


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 17 పేజీలు


# ఆపదలో సంజీవని@ 108




- 108 అంబులెన్స్ ప్రారంభించి ఇరవై ఏళ్ళు
- గర్భిణీలు, బాలింతలు, ప్రమాదంలో గాయపడ్డావారికి సహాయంగా...
- ఎవరికైనా..ఎప్పుడైనా అత్యవసర పరిస్థితులల్లో గుర్తొకొచ్చేది 108



సూర్య పెద్దపల్లి ప్రతినిధి

రోడ్డుపై ప్రమాదం జరిగినా.. ఇంట్లో ఎవరికైనా అత్యవసర పరిస్థితి ఏర్పడిన.. రయ్..రయ్... కుయ్..కుయ్మంటూ అత్యవసర సమయాల్లో సమాచారం రాగానే వెళ్లి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణం పోసే వాహనం 108 అంబులెన్స్. అలాంటి 108 అంబులెన్స్ సేవలు ప్రారంభమై నేటికి 20 సంవత్సరాలు పూర్తయింది. 2005 ముందు సరైన వాహన సదుపాయాలు లేక ఎంతో మంది వైద్యం అందక చనిపోయిన ఘటనలను చూసి 2005 ఆగస్టు 15న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసుకున్నారు. 2లో

## కరీంనగర్‌లో
# పాస్‌పోర్ట్ కేంద్రం అప్ గ్రేడ్

- ఇకపై ప్రతిరోజు 500 స్లాట్లకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటా
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్
- హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- రాష్ట్ర ప్రభుత్వ స్థలం ఇస్తే పర్మినెంట్ భవనం నిర్మిస్తామన్న బండి సంజయ్ 2లో



సూర్య కరీంనగర్ ప్రతినిధి




## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు
# అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- రాష్ట ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి 2లో
- 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితాతో పోల్చాలి
- స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

సూర్య రాజన్న సిరిసిల్ల.







# ఆటో డ్రైవర్ దారుణ హత్య

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల రూరల్ మండలం పొలాస- గుల్లపేట బైపాస్ రోడ్డు సమీపంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. వ్యక్తిని ఆది వారం అర్ధరాత్రి హత్య చేసిన దుండగులు మృతదేహాన్ని పక్కనే ఉన్న కాలువలో పడేసి వెళ్లారు. కాగా మృతుడిని జగిత్యాల పట్టణంలోని సుతారి పేటకు చెందిన ఎండి నయీముద్దీన్ (43) గుర్తించారు. వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ అయిన నయిముద్దీన్ గత రాత్రి సుమారు 12:30 గంటలకు జగిత్యాల పాత బస్టాండ్ (మిగతా 2లో)



# ఆపదలో సంజీవని @108

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఎన్నో రాష్ట్రాలకు ఈ అంబులెన్స్ సేవలను పరిచయం చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కింది. ప్రైవేట్ కంపెనీ భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర సమయాల్లో సేవలు అందించేందుకు ఈ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. 108 సేవలను ప్రారంభించి 20 సంవత్సరాలు పూర్తికాగా విరామ రహిత సేవలతో ఈ కాలంలో ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఆపద్బాంధవ వాహనం. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ మహమ్మారి విజృంభించిన సమయంలో కూడా 108 వాహన సిబ్బంది విరామం లేకుండా ఫ్రంట్ లైన్ వారియర్లుగా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న క్షతగాత్రులకు బాధితులకు మరింత వేగంగా వైద్యం అందించేందుకు ఆధునిక సాంకేతిక తో కూడిన పరికరాలను అంబులెన్స్ లో అధికారులు అమర్చారు. వాహనాలకు ప్రత్యేక జిపిఎస్ విధానాన్ని అమర్చారు.ఎక్కడైనా ప్రమాదం జరిగిందని 108 అంబులెన్స్ కు ఫోన్ రాగానే ఆ వచ్చిన ఫోన్ కాల్ వెంటనే అతడి మొబైల్ కు ట్రాకింగ్ లింక్ కూడా వెళ్తుంది దాని ద్వారా క్షతగాత్రుల వద్దకు క్షణాల్లో వెళ్లి ప్రాణాపాయం నుండి రక్షిస్తున్నారు. అంబులెన్స్ లో మినీ ఆక్సిజన్ సిలిండర్ తో పాటు, క్రిమిసంహారకమందు తాగిన వ్యక్తి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడే సెక్షన్ ఆపరేటర్ ను ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ లెవెల్స్, పల్స్ తెలుసుకునేందుకు అధునాతన ఆటోమేటిక్ మానిటర్ సైతం అందుబాటులో ఉండడంతో ప్రమాద పరిస్థితుల్లో ఉన్న వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని టెక్నీషియన్ ముందస్తుగా పసిగట్టి మెరుగైన సేవలు అందిస్తున్నారు. గర్భిణీలు బాలింతలను ఆసుపత్రికి తీసుకువచ్చి మళ్ళీ102 వాహనాల్లో వారి ఇండ్లకు సురక్షితంగా చేర్చుతున్నాయి.




### - నవజాత శిశువుల పాలిట సంజీవని 108 నియోనేటల్ అంబులెన్స్

అప్పుడే పుట్టినటువంటి నవజాత శిశువులు తల్లి గర్భంలో నుండి పుట్టగానే ఏదో ఒక లోపంతో ఇబ్బంది పడుతూ ఉంటారు. తక్కువ బరువుతో పుట్టడం, శ్వాస సరిగా తీసుకోలేకపోవడం ఉమ్మ నీరు మింగడం, బిడ్డ అడ్డం తిరగడం వంటి ఆపత్కాలంలో హైదరాబాద్ వరంగల్ లాంటి మహానగరాలకు తరలించేందుకు నవజాత శిశు వు అంబులెన్స్ లను జిల్లాకు ఒకటి చొప్పున 33 జిల్లాలకు జిల్లా మాతా శిశు కేంద్రాలకు అనుసంధానం చేశారు . ఈ అంబులెన్స్ లో అధునాతన పరికరాలు వెంటిలేటర్, సిరంజి పంపు, ఇన్ఫ్యుజన్ పంపు, మల్టీపారామీటర్, ఆక్సిజన్ ఇంక్యుబేటర్ వంటి సౌకర్యాలు శిశువును ఆసుపత్రికి తరలించే సమయంలో ఇంక్యుబేటర్ లో పెట్టడం వలన తల్లి యొక్క గర్భంలో ఉన్నట్టుగా ఉంటుంది. దీనివలన సరైన సమయానికి సరైన చికిత్స అందిస్తూ నవజాత శిశువుల పాలిట సంజీవనిగా మారుతున్నాయి. భారతదేశంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాక అత్యవసర వైద్య సేవలు అంది మరణాల రేటు భారీగా తగ్గాయి.

### - జిల్లాలో 9 అంబులెన్సులు.1 నియోనటల్ అంబులెన్స్

పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా తొమ్మిది 108 అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి. నిత్యం ఒక వాహనం ఐదు నుంచి ఆరు ట్రిప్పులు నిర్వహిస్తూ సగటున నేలకు 150 మందికి అత్యవసర సేవలు అందిస్తున్నారు. నవజాత శిశువుల కోసం 108 నియోనేటల్ అంబులెన్స్ సైతం జిల్లా మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండి సేవలు అందిస్తుంది. 108 సిబ్బందికి ప్రమాద సమయంలో ప్రాణాపాయాలు రక్షించే విధంగా ప్రత్యేక శిక్షణ సైతం అందించారు. అంబులెన్స్ వాహన పైలట్ లు సైతం ప్రత్యేక శిక్షణ ద్వారా నిమిషాల వ్యవధిలో ప్రమాద స్థలానికి చేరే విధంగా శిక్షణ పొంది ఉన్నారు. ఆపత్కాల సమయంలో సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలను నిలుపుతున్న 108 అంబులెన్స్ ప్రారంభించి 20 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జిల్లాలో ఎంతోమంది ప్రాణాలను కాపాడిన సిబ్బందిని పలువురు ప్రశంసిస్తున్నారు.

### సిబ్బంది పాత్ర కీలకం

**- జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్..**



పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా 9 వాహనాలు అందుబాటులో ఉన్నాయి.అత్యవసర సేవలలో శిక్షణ పొందిన టెక్నీషియన్ పైలెట్ అందుబాటులో ఉన్నారు. ప్రమాద స్థలం నుండి సమాచారం అందుకున్న వెంటనే మా సిబ్బంది క్షణాల్లో చేరుకొని క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందిస్తూ దగ్గర్ లో ఉన్న ప్రభుత్వాసుపత్రికి తరలించే ప్రాణాలు కాపాడుతున్నారు. 20 సంవత్సరాల కాలంలో సిబ్బంది సేవలో మరువలేనివి.

### ఆపద సమయంలో సంజీవని.

**- కుమారస్వామి..పెద్దపల్లి ఇంచార్జ్**



ప్రమాద సమయంలో, ఆపత్కాలంలో సంజీవనిలా 108 అంబులెన్స్ సేవలు అందిస్తున్నాం. కాల్ రాగానే క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటాం. అంబులెన్స్ లో అధునాతన పరికరాలను ఉపయోగించి ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నిస్తాం.

### 20 సంవత్సరాల నుండి 108 సేవలో పని చేస్తున్నాను...

**- 108 ఉద్యోగి. ఎమర్జెన్సీ టెక్నీషియన్ రామినేని రవి**



ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారికి సమయానికి సహాయం అందించే అవకాశం దక్కినందుకు ఆనందంగా ఉంది. ఈ సేవ ద్వారా నేను చాలా మంది ప్రాణాలను రక్షించాను. ప్రతి రోజు ప్రజలకి సేవ చేస్తూ,ఈ పని ద్వారా సమాజానికి ఉపయోగపడుతున్నానని గర్వంగా ఉంది..

### సేవా భావంతో పనిచేస్తున్నాం...

**- సటుకూరి రాజకుమార్.. పైలట్. పెద్దపల్లి**



కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలకు దూరం ఉంటూ సేవలు అందించాం.. ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది. అందుబాటులోకి వచ్చిన జిపిఎస్ విధానంతో క్షతగాత్రులను త్వరగా దావాఖానాలకు తీసుకు వెళ్తున్నాం.

# ఆర్టీసీ యాత్ర దానం కోసం దాతలు ముందుకు రావాలి

## - డిఎం రవీంద్రనాథ్

**సూర్య, హుజురాబాద్**

పేదల కోసం, విద్యార్థుల కోసం యాత్రలను పంపించడానికి యాత్రా దానం పథకం కోసం దాతలు ముందుకు రావాలని హుజురాబాద్ ఆర్టీసీ డిఎం రవీంద్రనాథ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ లో యాత్ర దానం పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి పేదవారికి పుణ్యక్షేత్రాలకు పంపడం గానీ, విద్యార్థులకు విజ్ఞాన యాత్ర కోసం తాము డబ్బులు చెల్లించి పంపడం కానీ చేయడమే ఈ పథకం ఉద్దేశం అని అన్నారు. ఎంతో మంది పేదలు ఇప్పటి వరకు ఒక్క యాత్ర కూడా చేయని వారు ఉన్నారని, అలాంటి వారికి యాత్ర చేయడానికి బస్సుకు డబ్బులు వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు బీద విద్యార్థులు, ప్రజల కోసం డబ్బులు చెల్లించి బస్సులను రిజర్వ్ చేసుకోవాలన్నారు. బీద వారికి ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో కొత్తగా పథకాన్ని ఆర్టీసీ అధికారులు ప్రవేశ పెట్టారని అన్నారు. 200 కిలో మీటర్ల లోపు ఎక్స్ ప్రెస్



బస్సులకు రూ. 26,707 రూపాయలు, సూపర్ లగ్జరీ బస్సులకు రూ. 29,752 రూపాయలు, డీలక్స్ బస్సులకు 32,587 రూపాయలు, రాజధాని బస్సులకు 43,507 రూపాయలు చెల్లిస్తే వారు చెప్పిన యాత్రకు, విజ్ఞాన యాత్రకు ఆర్టీసీ అధికారులు తీసుకొని వెళ్తారని అన్నారు. దాతలు ముందుకు వచ్చి పేదలకు యాత్రలు చేయడానికి యాత్రా దానం పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.



# కరీంనగర్‌లో పాస్ పోర్ట్ కేంద్రం అప్ గ్రేడ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఫార్చ్యూన్ మాల్‌లో కొత్త భవనంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు రోజుకు 230 స్లాట్లు మాత్రమే అందు బాటులో ఉండగా, ఇకపై 500 స్లాట్లు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించేందుకు విశాలమైన వెయిటింగ్ హాలు, పార్కింగ్, వీల్‌చైర్, చిన్నపిల్లల సంరక్షణ గది వంటి సౌకర్యాలు కలిగిన ఈ కొత్త భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయిస్తే శాశ్వత భవనం నిర్మించేలా చర్యలు తీసుకుంటామని బండి సంజయ్ హామీ ఇచ్చారు. పాస్‌పోర్ట్ సేవలను దేశ ప్రజల దరి చేరేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 11 ఏళ్లలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. ఒకప్పుడు నెలల తరబడి పట్టే పాస్‌పోర్ట్, ఇప్పుడు సాధారణంగా 10 రోజుల్లో, తత్కాల్ కింద 1%-%2 రోజుల్లో అందుబాటులోకి వస్తోందని వివరించారు. పాస్‌పోర్ట్ అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ కృషి వల్ల తెలంగాణలో పాస్‌పోర్ట్ సేవలు వేగవంతమై, గతేడాది 9 లక్షలకుపైగా దరఖాస్తులు పూర్తి చేసినట్లు మంత్రి ప్రశంసించారు. తెలంగాణలో ప్రస్తుతం బేగంపేట్, అమీర‌పేట్, తోలిచౌకీ, నిజామాబాద్‌తో పాటు కరీంనగర్‌లో పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ఉన్నాయని, వాటిలో కరీంనగర్ కేంద్రం ప్రత్యేక గుర్తింపు పొందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీ.సి. లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి నగేష్ వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ దారుణ హత్య

(మొదటి పేజి తరువాయి)

నుండి ఇద్దరు ప్యాసింజర్లను ఎక్కించుకొని తన పాన్ షాప్ ముందు నుండి ధర్మపురి వైపు వెళ్లడం చూసినట్లు మృతుడి సోదరుడు ఇస్సాక్ తెలిపాడు. ఇదిలా ఉండగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్న సిరిసిల్ల

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 3


# కొదురుపాకలో యూరియా కేంద్రం ఆకస్మిక తనిఖీ

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దు

**సూర్య బోయినపల్లి**

జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. బోయినపల్లి మండలం కొదురుపాకలోని రైతు వేదికలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ



చేస్తుండగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టోకెన్ పద్ధతి, ఎరువుల పంపిణీ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు.రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని



సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు.

## మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు

**సూర్య రుద్రంగి**



తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందడన్న విషయం తెలుసుకొని చలించిపోయిన తోటి స్నేహితులు ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సహాయాన్ని చేయాలనీ నిర్ణయించుకున్నారు. ఈ మేరకు నగదు సేకరించిన మొత్తాన్ని మిత్రుడి కుటుంబానికి అందజేశారు. వివరాల్లోకి వెళితే రుద్రంగి మండల కేంద్రంనికి చెందిన పరంకుశం శేషాద్రి గత కొన్ని రోజుల ముందు అనారోగ్యం కారణంగా మృతి చెందాడు.తనతో చదివిన మిత్రులు సోమవారం నిత్యవసర సరకులతో పాటు 62,000 నగదును వారి కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబానికి ఎలాంటి సహాయం అవసరం ఉన్న చేస్తామని హామీ ఇచ్చారు .ఎవరైనా దాతలు ఉంటే ఈ నిరుపేద కుటుంబానికి సహాయం చేసి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2011-12 విద్యా భారతి, చైతన్య భారతి, జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి మిత్రులు, 2012-14 ఇంటర్ మిత్రులు,చిన్ననాటి స్నేహితులతో పాటు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఇంజనీరింగ్ పితమహుడు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా జిల్లాలోని ఇరిగేషన్, మిషన్ భగీరథ, పంచాయత్ రాజ్, రోడ్డు మరియు భవనాలు, మరియు గృహ నిర్మాణ శాఖల అధికారులు, ఉద్యోగస్తులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ముఖ్య అథితులుగా పాల్గొన్న టీ.జి.ఓ సంఘ జిల్లా అధ్యక్షులు సమర సేన్, కార్యదర్శి సయ్యద్ జబి, టీ.ఎన్.జి.ఓ కార్యదర్శి సుదర్శనం మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ నిర్మాణం కోసం చేసిన సేవలు కొనియాడారు. సాంకేతికత అభివృద్ధి చెందని రోజుల్లోనే అయన నిర్మించిన కట్టడాలు, సాగునిటీ, తాగునిటీ ప్రాజెక్టుల నిర్మాణలను గుర్తు చేసుకున్నారు. అయనకున్న పట్టుదల, నిజాయితీ, ఏదో సంపత్తి గుర్తించి భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదునిచ్చి గౌరవించిందన్నారు. ప్రతి ఒక్కరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను స్మరించుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఇంజనీరింగ్ శాఖల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కిషోర్, జానకి, ముజహిద్ అన్వర్, సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, శాంతయ్య, వరప్రసాద్, ఏఇఇలు వెంకట్ రెడ్డి, శ్రీకాంత్,సాగర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు సిరిసిల్లకు మంత్రి అడ్లూరి రాక

### - మాదిగ ఎమ్మెల్యేలకు సన్మాన సభ

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు (మంగళవారం) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రానున్నట్లు జిల్లా ఏమ్మార్పిఎస్ నాయకులు పసుల వెంకటి సోమవారం ప్రకటనలో తెలిపారు. మాదిగ మంత్రి, ఎమ్మెల్యేలకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే.కన్వేన్షన్ హాల్లో నిర్వహించ తలపెట్టిన సన్మాన సభకు జిల్లా, మండల, గ్రామ స్థాయి నుండీ మాదిగలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతూ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పెన్షన్ డబ్బులు పెంచాలని తాసిల్దార్‌కు వినతి పత్రం

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికలకు ముందు చెప్పిన ప్రకారము వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు, పూర్తి వికలాంగులకు పెన్షన్ డబ్బులు పెంచి సకాలంలో ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సోమవారం రోజున వికలాంగులు, చేయూత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిల ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భూపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తర్ర శంకరయ్య మాదిగ మాట్లాడుతూ ఎలక్షన్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వికలాంగులకు 3000 నుంచి 6000 రూపాయలు చేయూత పెన్షన్ లబ్ధిదారులకు 2000 నుంచి 4 వేలకు పూర్తి అంగవైకల్యం కలిగిన వికలాంగులకు 15వేల రూపాయలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వము ఇప్పటివరకు అమలు చేయలేదని వెంటనే పెన్షన్ డబ్బులు పెంచి పెన్షన్ లబ్ధిదారుల ఆదుకోవాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యం.ఆర్.పి.ఎస్ ఉపాధ్యక్షులు లింగంపల్లి అర్జున్, వికలాంగుల పోరాటాసమితి అధ్యక్షులు బ్రహ్మాచారి, చేయూత పోరాట సమితి సభ్యులు చిలుక సత్తవ్వ, మల్లవ్వ పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్ల సెంట్రల్ లైటింగ్ వెలుగులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణ సుందరీకరణలో భాగంగా పట్టణంలోని మొదటి, రెండవ బైపాస్ రోడ్లు సెంట్రల్ లైటింగ్‌తో జిగేల్ మంటుంది.రగుడు జంక్షన్ నుండి విద్యానగర్ నగర్ జంక్షన్ వరకు 4 కీ.మీ,రగుడు జంక్షన్ నుండి వయా చంద్రంపేట, చిన్న బోనాల, పెద్ద బోనాల,పెద్దూర్ నుండి వెంకటపూర్ వరకు 11కీ.మీటర్ల మేర రహదారి నిర్మాణానికి 7.10 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టంను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేశారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ప్రారంభించారు. దీంతో రెండు బైపాసులు సెంటర్ లైటింగ్‌తో వెలుగులు జిమ్ముతుంది.

## ఇంజనీర్లకు సన్మానం

**సూర్య తంగళ్లపల్లి**





తంగళ్ళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే సందర్భంగా, ఎంపీడీవో లక్ష్మీనారాయణ పంచాయతీరాజ్ విభాగంలో ఇంజనీర్లుగా పని చేస్తున్న, మహేష్ ఏఈ పిఆర్,రాజ నరసయ్య ఈసిజెయిలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రమేష్,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయం వద్ద బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరాన వెలసిన సాయిబాబా దేవస్థానం వద్ద బతుకమ్మ పండుగ సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిరిసిల్ల కొత్త బస్టాండ్ అభివృద్ధి కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌కు వారు వినతి పత్రం సమర్పించారు. రానున్న బతుకమ్మ పండుగ సందర్భంగా సాయిబాబా దేవాలయం వద్ద బతుకమ్మల నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో మహిళలు వస్తారని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. మరోవైపు ఆర్టీసీ కార్గో సేవలను కొత్త బస్టాండ్ నుండి నిర్వహించేలా చర్యలు చేపట్టాలని,కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఆర్టీసీ ఖాళీ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వారు తమ వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ నాయకులు నంది శంకర్, పంతం రవి, మోర రవి, డాక్టర్ రాజమల్ల, దాసరి వెంకటేశం, కల్లేపల్లి సత్యనారాయణ, మెరుగు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మోదీ కానుకగా... పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ళు పంపిణి...

**సూర్య గంభీరావుపేట**



మోదీ కానుకగా బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండలంలోని సముద్రా లింగాపూర్ 21, గోరింటాల 13 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు 34 సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ గోరంటాల హెచ్ఎం మనోహర్ రెడ్డి, సముద్రా లింగాపూర్ హెచ్ఎం రామారావు ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్, ఓబీసీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్, నాయకులు మోహన్,ఎలేందర్ మహేష్ యాదవ్, స్వామి నాగరాజ్ గౌడ్,సర్వోత్తమ్ రవీందర్, ప్రసాద్, మహేష్, దేవేందర్ యాదవ్, శ్రీనివాస్ చారి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి పనులపై ఈవో ఆరా

**సూర్య, వేములవాడ**



వేములవాడ అభివృద్ధికి నోచుకుంటున్న తరుణంలో భక్తులకు అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో దర్శన సౌకర్యం అందించాలనే సంకల్పంతో సాగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్. రమాదేవి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భీమేశ్వరాలయం, విఐపి రోడ్డు, భీమేశ్వర సదన్, శంకర మఠం, వేద పాఠశాల వంటి పలు ప్రదేశాలను సందర్శించి పనుల పురోగతి గురించి ఆరా తీశారు. వీరి వెంట ఆలయ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# నాణ్యమైన వైద్యంతో పశువుల సంరక్షణ


**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ - పశువుల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ**

**సూర్య, జగిత్యాల**

పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతుల ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న పశు వైద్యశాల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**- పశు సంపద ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో కలిగిన దేశం భారత దేశం**





నేడు దేశంలో పశు సంపద తగ్గి జనాభా పెరుగుదల ఎక్కువ కావడం ఆందోళనకరం అన్నారు. పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలోనే నాణ్యమైన పశు వైద్యం అందించేలా ప్రత్యేక వైద్యశాలలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం జరిగిందనీ తెలిపారు. పశు వైద్యశాలలో అన్ని రకాల మందులు, వ్యాక్సినేషన్ అందుబాటులో ఉన్నాయని పశువుల్లో అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యులను సంప్రదించాలని రైతులకు సూచించారు ఎమ్మెల్యే. వ్యవసాయ యాంత్రీకరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం జరిగింది అని,రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలిచిందని అన్నారు.ముఖ్యమంత్రితో కలిసి పని చేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఎడి డా.నరేష్, డిప్యూటీ డైరెక్టర్ వేణు గోపాలచారి, డా.హిమజ, సీనియర్ నాయకులు సదాశివ రావు,మాజీ ఏఎంసి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, బాలముకుందం, నక్కల రవీందర్ రెడ్డి,చెరుకు జాన్,గడ్డం నారాయణ రెడ్డి,ఎంపిఓ రవి బాబు, ఎంఈఓ గంగాధర్, ఎఈ రాజమల్లయ్య, మాజీ ఎంపిటిసి శంకర్,మాజీ సర్పంచ్లు బోనగిరి నారాయణ, అంకం సతీష్,బుర్ర ప్రవీణ్,ప్రకాష్,మల్లారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాజగోపాల్ రావు, రవీందర్ రావు,గంగనీలయ్య, శ్రీకాంత్, శేఖర్,రామ్ కిషన్, శ్రీనివాస్ రావు,దామోదర్ రావు, వెంకటేశ్వర రావు, నాయకులు, అధికారులు, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్‌లు పెంచకుంటే రాజీనామా చేయాలి

**- పెన్షన్లు పెంచాలని ఆర్ఐకి వినతి పత్రం - జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ**

**సూర్య, మల్యాల**

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, సోమవారం ఎమ్మార్పీఎస్ మండల్ కన్వినర్ ముప్పారపు రామస్వామి, ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికారి ప్రతినిధి బెజ్జంకి సతీష్ వికలాంగులు బీడీ కార్మికులతో కలిసి పెన్షన్లు పెంచాలని మండల కేంద్రం తాహాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ తిరుపతికి వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవంటూ అందాల పోటీలకు డబ్బులు ఎలా ఉన్నాయని వందల ఎకరాల భూములు ఉన్న వారికి రుణమాఫీ చేయడం కోసం డబ్బులు ఎలా వచ్చాయని అన్నారు కానీ ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ పెంచడం కోసం డబ్బులు డబ్బులులేవా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నక్క రాజయ్య, తడగొండ రాజు, కో కన్వినర్ గుడిసె రవి, బెజ్జంకి రవి, ముప్పారపు అశోక్, నేరెళ్ల బుజ్జక్క, మునుగురు అజయ్, వృద్ధులు,వితంతులు,వికలాంగులు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సూర్య రిపోర్టర్ నారాయణకు ఆర్థిక సహాయాన్ని అందించిన టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు


**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ సూర్య రిపోర్టర్ గోరుమంతుల నారాయణను సోమవారం టియూడబ్ల్యూజే (ఐజేయూ) మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్‌లు మాట్లాడుతూ మాతోటి విలేఖరి సూర్య పత్రిక నారాయణ గత రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురికగా ఆయనకు డాక్టర్లు సర్జరీ చేసి ఒక కాలు తొలగించారు. సర్జరీ చేసిన విషయం తెలుసుకున్న మెట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను పరామర్శించి ఈవిధంగా చూస్తామని అనుకోలేదని తను అందరితో చాలా కలుపుగోలుగా ఉండేవాడని తనకు మేమున్నాం అన్న ధైర్యాన్ని ఇవ్వడంతో పాటుగా ఆర్థిక సహాయాన్ని అందించమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్,గౌరవ సలహాదారు దాసం కిషన్,ఉపాధ్యక్షులు జంగం విజయ్,సాజిద్ పాష,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, కుర్ర రాజేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంక్షేమ పథకాల ఆన్లైన్‌కు సిఎస్సి సెంటర్లకు అనుమతినివ్వాలి

**జగిత్యాల ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను, పౌర సేవలను,రెవెన్యూ సర్వీసులు, ఆర్‌టివి సర్వీసులు, లేబర్ కార్డు సర్వీసులు ఆన్లైన్ అప్లికేషన్ సేవలకు సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్లకు అవకాశం కల్పించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. గ్రామస్థాయిలో ప్రజలకు, పౌర సేవలను మరింత చేరువ అయ్యే అవకాశం ఉన్నందున సిఎస్‌సి ద్వారా ఆన్‌లైన్ చేసే అను మతిని ఇవ్వాలని తెలంగాణ సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ సభ్యులు కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 565 కేంద్రాలు కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రజలకు నిరంతర సేవలు అంది స్తున్నామని వెల్లడించారు.గత 12 సంవత్సరాలుగా గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ సేవలను డిజిటల్ లిటరసీ మిషన్ కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్, పిఎం కెవి, వంటి అనేక కార్యక్రమా లను పట్టణ గ్రామీణ స్థాయి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ అప్లికే షన్లను చేస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న సెంటర్ నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు అప్లికేషన్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పథకాలకు సంబంధించి కూడా ఆన్లైన్ చేసే అవకాశాన్ని కల్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పల్లికొండ అనిల్,చిలుక మనోహర్, రఘుపతి రెడ్డి, మల్లేశ్, నిజనపురం శేఖర్, గణేశ్,సాగర్,రాజేశ్, తిరుపతి, చంద్ర మౌళి, సురేశ్, నవీన్, సతీశ్ పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేతో- బాధితులకు సత్వర న్యాయం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య, జగిత్యాల**



గ్రీవెన్స్ డేలో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డేలో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజావాణికి 31 ధరఖాస్తులు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**




ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 31 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్, జగిత్యాల, మెట్‌పల్లి, ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**





మండలంలోని మైతాపూర్ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన ఓటు పద్ధతి ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజనాల మధు కుమార్,ఉపాధ్యక్షుడిగా వంగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శివనీతి అమరేందర్,కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి, సహాయ కార్యదర్శిగా దేశవేణి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వివిధ కుల సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

## కలెక్టరేట్ ఆవరణలో పెట్రోల్ డబ్బాతో గంగపుత్రుల నిరసన

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



మెట్పల్లి మండలం కొనరావు పేట కొండ్రికర్ల గ్రామానికి చెందిన గంగ పుత్రులు సోమవారం కలెక్టరేట్‌లో పెట్రోల్ డబ్బాతో నిరసన తెలిపారు. తమ ఊరికి సంబంధించిన చెరువులు తమకు చెందాలని ముదిరాజులు తమ చెరువులపై ఆధిపత్యం చెలాయిస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని గత కొద్ది రోజులుగా గంగపుత్రులు నిరసన వ్యక్తం చేస్తూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతో తమకు న్యాయం జరిగే వరకూ కలెక్టరేట్ ప్రాంగణంలో పెట్రోల్ డబ్బాతో వచ్చి నిరసన తెలుపగా అడ్డుకున్న పోలీసులు వారి వద్ద నుండి పెట్రోల్ డబ్బాను లాక్కోవడంతో న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని కూర్చొని నిరసన తెలుపుతామని వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.





# డ్రగ్స్ నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవు తున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,



డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి కౌన్సిలింగ్ అందించి అవసరమైతే గోదావరిఖని ఆసుపత్రిలో డి అడిక్షన్ సెంటర్ నందు చికిత్స అందించాలని సూచించారు.అటవీ శాఖ అధికారులు అటవీ భూములను పరిశీలించి గంజాయి సాగును నియంత్రించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి, ఆర్డిఓ పెద్దపల్లి గంగయ్య, పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అవకాశాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదగాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.




సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా పంపిణీ చేసిన చేపల సంచార వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్ల అర్చనకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయ వాహనాన్ని 60% సబ్సిడీతోలి అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా చేపల విక్రయ వాహనాన్ని అందించడం జరిగిందని అన్నారు.చేపల సంచార వాహనం ద్వారా ఉపాధి కల్పనకు మంచి అవకాశం ఉంటుందని, నాణ్యమైన చేపలు లబ్ధిదారులకు అందిస్తూ బాగా వ్యాపారం చేయాలని, మంచి లాభాలు సంపాదించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కాలిందిని, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



శ్రీ వాణి విద్యానికేతన్ హైస్కూల్ & స్టే స్కూల్ ఆధ్వర్యంలో శ్రీవాణి పాఠశాలలో ఘనంగా కార్యక్రమం జరిగింది. 8వ కాలనీ నుండి ప్రభుత్వం ఎన్నిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులుగా అబ్బు కేశవరెడ్డి మాడద సమ్మిరెడ్డి, అలాగే శ్రీవాణి పాఠశాల నుండి ఎన్నికైన పుల్లూరి శారద, అన్యం లక్ష్మీ లను TRSMA సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా టంగుటూరి రాజయ్య, పి.పాపి రెడ్డి, పాశం ఓదెలు, ఏ.శ్రీనివాస్, పి.యాదగిరి, కె.కళాధర్ రెడ్డి, జి.లక్ష్మణ్ కుమార్ (శ్రీవాణి పాఠశాల కరస్పాండెంట్),ప్రిన్సిపాల్ జి.మానస తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మదర్ థెరిసా కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో యజమాన్యం అధ్యాపకులు, విద్యార్థులు సోమవారం ఇంజనీరింగ్ డేను బ్లాక్ డేగా ప్రకటించి నల్ల బ్యాడ్జీలతో ఫ్లాకార్డులు పట్టుకొని గేటు ముందు నిరసన తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం నుండి టూషన్ ఫీజు రియంబర్స్మెంట్ రాక కళాశాల నిర్వహణ కోసం యజమాన్యం కోట్ల రూపాయల అప్పు చేసి ఇప్పుడు నడపలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఉద్యోగస్తులకు జీతాలు పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ వల్ల గత నాలుగు సంవత్సరాలలో సుమారు 10 వృత్తి విద్యా కళాశాలలు మూసివేతకు గురికాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాష్ట్రంలో చాలా కళాశాలలో మూసివేసినట్లు గుర్తు చేశారు.

## వరి పంటలలో సస్యరక్షణ చర్యలను చేపట్టాలి

**సూర్య ఎలిగేడు**

మండలంలోని నర్సాపూర్ గ్రామంలో సోమవారం కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త సతీష్



చంద్ర రైతులకు వరి పంటలో పాటించవలసిన జాగ్రత్తలు,సస్యరక్షణ యాజమాన్య పద్ధతుల గురించి వివరించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాండం తొలుచు పురుగు సంబంధించి లింగాకర్షక బుట్టలను 25 మంది రైతులకు ఎకరానికి నాలుగు చొప్పున పంపిణీ చేశారు.దీని ద్వారా మగ రెక్కల పురుగులు గమనించినాట్లయితే పురుగుల మందులు పిచికారి చేయలని సూచించారు. వీటితోపాటు 25 మంది రైతులకు వేప నూనెను అంద చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమాపతి, పిఏసిఎస్ చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి,ఎఈఓలు గణేష్,సురేష్, శరణ్య తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19న జాబ్ మేళా నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్‌లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 19న శుక్రవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు.టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్‌లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడల్ అనలిస్ట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని,ఈ పోస్టులకు 2022 నుంచి 2025 వరకు సంవత్సరాలలో డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 19 రోజున సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళాలో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని తెలిపారు.

## ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంసిహెచ్ లోని ఔట్ పేషెంట్ బ్లాక్‌లు, ఆపరేషన్ థియేటర్‌లు, గర్భిణి స్పెషల్ వార్డులు, చిన్న పిల్లల వార్డులను, ల్యాబ్, మందుల పంపిణీ కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాలని, ఔట్ పేషెంట్ సేవల సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పెద్దపల్లి ఎంసిహెచ్ ఆసుపత్రిలో సెప్టెంబర్ నెలలో 136 ప్రసవాలు జరిగాయని తెలుసుకున్న కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, టీకాలు సకాలంలో వేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం పోలీస్ స్టేషన్లో నూతన ఏఎస్ఐల చేరిక

**- సత్తయ్య, రామారావు ప్రమోషన్‌పై రామగుండం కమిషనరేట్ నుండి బదిలీ**

**సూర్య ముత్తారం**



ముత్తారం పోలీస్ స్టేషన్లో నూతనంగా పదోన్నతిపొందిన ఏఎస్ఐలు సత్తయ్య, రామారావు సోమవారం అధికారికంగా తమ విధుల్లో చేరారు. వీరిద్దరూ రామగుండం పోలీస్ కమిషనరేట్ నుండి ముత్తారం పోలీస్ స్టేషన్కి బదిలీ అయ్యారు. ప్రమోషన్ పొందిన అనంతరం ముత్తారం స్టేషన్‌లో డ్యూటీ రిపోర్ట్ చేయడంతో స్టేషన్ వాతావరణం సానుకూలంగా మారిందని స్థానిక అధికారులు అభిప్రాయపడ్డారు. హెడ్ కానిస్టేబుల్ మధునయ్య సమక్షంలో వీరిద్దరూ విధుల్లో చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు నూతన ఏఎస్ఐలకు శుభాకాంక్షలు తెలిపారు.

## అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి "సోలార్ ఫెన్సింగ్"

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతులు పంట వేయడమే కాదు వాటిని కాపాడుకోవడానికి నానా కష్టాలు పడుతున్నారు. ఊరికి దూరంగా, గుట్టలకు దగ్గరగా వేసే పలు పంటలకు సోలార్ ఫెన్సింగ్ వేస్తున్నారు. అడవి జంతువులు వచ్చినప్పుడు అవి తాకగానే జల ధరించడంతో పారిపోతాయి.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**సూర్య-సుల్తానాబాద్**



సుల్తానాబాద్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే హంగామా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో విద్యార్థులు హోరెత్తించారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రతిభ ప్రదర్శించినటువంటి పార్థు, ప్రకాష్‌లు, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యుత్తమ మారులు సాధించిన ఎ.నవీన్, అభిషేక్, విజయ్, నందిని, సిద్దార్థలను ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారిణి డి.కల్పన సన్మానించారు. ఈ సందర్భంగా డిఐఈఓ కల్పన మాట్లాడుతూ సెకండియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఫస్ట్ ఇయర్ విద్యార్థులు మంచి మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించాలని, అన్ని రంగాల్లో తమ ప్రతిభ చాటుకోవాలని సూచించారు. అనంతరం రాష్ట్రస్థాయి మిమిక్రీ ఆర్టిస్ట్ ఎస్. రాజ్ కుమార్ ఇచ్చిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి. శ్రీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ ఆఫీస్ ముందు వికలాంగుల ధర్నా

## - సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి

**సూర్య రామడుగు**



ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదంటూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం రామడుగు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకుని జువ్వాల శ్రీనివాస్ జనార్ధన్ లు మాట్లాడుతూరాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ 6000/-కు పెంచాలని, వృద్ధులు వితంతు వులు ఒంటరి మహిళలు నేత, గీత, బీడీ కార్మికు లతో పాటు మిగితా పెన్షన్ దారుల పెన్షన్ రూ 2000/- నుండి రూ 4000 పెంచాలని డిమాం డ్ చేశారు. "పెన్షన్ దారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతులు రుణమాఫీ, భూస్వాములకు రైతు బంధు ఇచ్చిన రేవంత్ నిస్సహాయ స్థితిలో ఉన్న పెన్షన్ దారుల పెన్షన్లు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. దొరలు, భూస్వాములు, సంపన్నుల పక్షాననే రేవంత్ ఉన్నాడు తప్ప పేద వర్గాల పక్షాన లేడు అనేది పెన్షన్ దారుల విష యంలో రుజువైంది అని అన్నారు.4000 పెన్షన్లు సరిపోక వికలాంగులు, 2000 పెన్షన్లు సరిపోక వృద్ధులు వితంతువులు ఇతర చేయూత పెన్షన్ దారులు గోస పడుతుంటే రేవంత్ రెడ్డికనీసం చలనం లేదని అన్నారు. ఏ దిక్కు లేని పెన్షన్ దారులకు న్యాయం చేయలేని రేవంత్ రెడ్డికి తెలంగాణను పరిపాలించే అర్హత లేదని అన్నారు.మాట ఇచ్చి ఇరవై రెండు నెలలు దాటి నా ఇంకా నిలబెట్టుకోక పోవడం రేవంత్ రెడ్డి చేసిన ద్రోహానికి నిదర్శనం.ఇకనైనా తీరు మార్చు కొని తక్షణమే అన్ని రకాల పెన్షన్లు పెంచాలి అని అన్నారు.పెన్షన్ దారుల సమస్యలు పరిష్కా రం అయ్యేంత వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ నెల 21 నుండి 26 వరకు అన్ని గ్రామ పంచాయితీల వద్ద దీక్ష లు చేపడతామని హెచ్చరించారు.పెన్షన్లు పెంచు డో లేదా రేవంత్ దిగిపోవుడో ఏదో ఒకటి తేల్చు కుంటామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దా ర్ రాజేశ్వరికి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి అనిల్ మాదిగ ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రాజన్న మాదిగ ఎమ్మెస్పి జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని అంజయ్య నాయకులు జట్టిపల్లి రామవ్వ అమీనా బేగం కవిత జరీనా శ్రీపద మహేష్ చారి జోగిని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలి

**సూర్య జమ్మికుంట**



వృద్ధులు వితంతువులకు వికలాంగులకు చేయూ త పెన్షన్ దారులకు పెన్షన్ పెరగాలని కోరుతూ ఎమ్మార్పీఎస్,వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6000 వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళ లు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచాలని ఇప్పటికీ నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసు కున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచుతామని అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ 2000 నుండి 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు ఎన్నికల మేనిఫెస్టో కూడా వాగ్దానం చేశారు కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిన ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు ఇది ఘోరమైన మోసం ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగులకు వృద్ధులకు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల కు ఏ మాత్రం సరిపోవడం లేదు దీనివల్ల వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయి ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజులపాటు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు అంగవైకల్యం నిస్సహాయ స్థితి నిరాధారణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమా నాలు అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాం గులు వృద్ధులు వితంతువులను పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు కనీసం సరి అయిన తిండి తినడానికి కూడా సరిపోను పెన్షన్ ఇవ్వని ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేద న్నారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సామాజిక పెన్షన్లు పెంచాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అంబాల రాజు మాదిగ కో ఇన్చార్జి మిట్టపల్లి రాజేష్ వి హెచ్ పి ఎస్ నాయకులు ముత్యాల రంగయ్య నేర్పటి రవి గుండ్ల నాని సిహెచ్ వైకుంఠం దాసరపు రవి ఎండి సాదిక్ శారద పీర్ల సమ్మయ్య చిట్యాల ఓదయ శనిగా రపు రమేష్ ఆలకుంట రమేష్ పోచయ్య సెట్టి సులోచన రాచపల్లి లచ్చమ్మ రాచపల్లి అంకుష్ బీహార్ కృష్ణ దొడ్డే అనిల్ ముత్యాల వెంకన్న సజ్జన శ్రీను సాంబయ్య శోభ మధు శరత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ పోరాటం ఫలించింది

**- బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్**

**సూర్య కరీంనగర్**




భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తూనిక ఆకుపై జీఎస్టిని 18 నుంచి ఐదు శాతానికి కుదిం చడం హర్షణీయమని ఎట్టకేలకు బిఎంఎస్ పోరాటం ఫలించిందని అన్నా రు. కరీంనగర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమపై రాష్ట్రంలో 10 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవి స్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో చేతివృత్తుల పరిశ్రమగా పరిగణిం చాలంటూ బిఎంఎస్ తరఫున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని సుదీర్ఘంగా ఉద్యమించమన్నారు. రానున్న రోజుల్లో బీడీ ఉత్పత్తులపై కూడా జీఎస్టీని కుదించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయంగా కార్మికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్య దర్శి తొర్తి శ్రీనివాస్, మొగిలిపాలెం తిరుపతి, నక్క అరుణ్,ఆకుల తిరుపతి, దేవరనేని మహేందర్ రావు, నాగుల ఆంజనేయులు పాల్గొన్నారు.

## హిందీ అందరూ నేర్చికోవాలి

**సూర్యరాయికల్**



జాతీయ భాషను ప్రతి ఒక్కరు నేర్చుకొని మాట్లాడాలని ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి సూచించారు.మండలం లోని మైతాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం హిందీ దివాస్ నిర్వహించారు.విద్యార్థులకు ఉపన్యాసం పోటీలు పెట్టారు. హిందీ గీతాలు పాడిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్య ను ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో వేముల మధు, కల్వకోట కార్తీక్,సిద్దె గంగారాజం, రాపర్తి నర్సయ్యలు పాల్గొన్నారు.

## ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఘన నివాళులు

**సూర్య ఇల్లంతకుంట**



సూర్యపేట జిల్లా తుంగతుర్తి మండలంలో ఈ పంచాయతీ ఆపరే టర్గా విధులు నిర్వహిస్తున్నఏలేటి సోమిరెడ్డి ఆత్మ హత్యకు పాల్పడి మృతి చెందాడు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏలేటి సోమిరెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు.ఎంపిడిఓ శశికళ, ఎంపిఓ శ్రీనివాస్,ఈ పంచాయతీ కంప్యూ టర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే

**సూర్య కరీంనగర్**



భారతరత్న మోక్ష గుండం విశ్వేశ్వర య్య 164వ జయం తి సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని పంచాయతీరాజ్ కరీంనగర్ డిఈఈ ఈసరి జనార్దన్, పంచాయతీ రాజ్ మెట్టుపల్లి డిఈఈ బండ రమణారెడ్డి, మానకొండూర్ డిఈఈ కర్నె రవి ప్రసాద్, పంచాయతీరాజ్ రిటైర్డ్ డిఈఈ బొమ్మరాతి వెంకన్న, ప్రముఖ ఇంజనీర్ కొల అన్నారెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొమ్మకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బట్టు రాజేందర్, క్లబ్ చాటర్ ప్రెసి డెంట్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పురుమల్ల శ్రీనివాస్, చింతల కిషన్ పటేల్, కామిరెడ్డి నరసింహారెడ్డి, మాసినేని చక్రధర్ మోక్షగుండం విశ్వేశ్వ రయ్య చేసిన సేవల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్కు చెందిన పి. సబిత (47) అనారోగ్యం తో బాధపడుతూ, ఆర్థి కంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని గమనించిన కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యు లు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు.ఈ సహాయం పురుమల్ల శ్రీనివాస్ (ఐఎన్సీ, కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి),కందుల సాగర్ (చైర్మన్, కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్),తోట సాగర్ పటేల్, బండారి అమర్ గౌడ్,పట్టెం శివ కుమార్ సమక్షంలో అందజేయబడింది.ఈ సంఘటన ట్రస్ట్ సభ్యుల సేవాభావం, సమాజానికి అండగా నిలిచే తీరును చాటిచెప్పింది.

## యూనియన్ బ్యాంకు సర్వీస్ సెంటర్ ప్రారంభం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంటలో యూనియన్ బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్ను బ్యాంకు మేనేజర్ దొర స్వామి నాయక్ ప్రారంభించారు బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు కస్టమర్ సర్వీస్ సెంటర్ని ఖాతాదా రులు ఉపయోగించుకోని బ్యాంక్ సేవలు పొందాలని తెలిపారు, సమావేశం లో బ్యాంకు ప్రతినిధి సమ్మెట, అచ్యుత్, ఖేమ్ చంద్, ఏరియా మేనేజర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ దినోత్సవం

**సూర్య కరీంనగర్**




స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల ఆధ్వ ర్యంలో సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్గా పనిచేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1861-1962) గౌరవార్థం, ఆయన పుట్టినరోజుని ఇంజనీర్ల దినోత్సవ ముగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదే శంలో అనేక నదులపై ఆనకట్టలు, వంతెనలు కట్టి నీటిపారుదల, త్రాగు నీరు పథకాల ద్వారా జలవనరుల సద్వినియోగానికి అంతర్జాతీయంగా పేరుపొందాడని, ఆయనకు పేరు తెచ్చిన పథకాలలో కృష్ణ రాజ సాగర్ ఆనకట్ట, దానికి ఆనుకొని వున్న బృందావన ఉద్యానవనం, భద్రావతి ఇను ము, ఉక్కు కర్మాగారం, మైసూర్ చందనపునూనె కర్మాగారం, బ్యాంక్ ఆఫ్ మైసూరు స్థాపన ముఖ్యమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్. యస్.యస్. పిఓ డాక్టర్ జి. వెంకటరాజిరెడ్డి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఇసుక డంపులపై రైడ్

**- 80 ట్రాక్టర్ ట్రిప్పులు స్వాధీనం**

**సూర్య తిమ్మాపూర్**



కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన రైడ్లో అక్రమంగా నిల్వ చేసిన 80 ట్రాక్టర్ల ఇసుక ట్రిప్పులను స్వాధీనం చేసుకున్నమని ఎల్ఎండి కాలనీ ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. అనం తరం వాటిని తిమ్మాపూర్ తహసీల్దార్కు అప్పగించమని వారు తెలిపారు.

# పోషణ మాసోత్సవాలు విజయవంతం చేయాలి

**- అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**- ఈ నెల 17 నుండి వచ్చే నెల 16 వరకు పోషణ మాసోత్సవాలు**




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈ నెల 17 నుండి వచ్చే నెల 16 వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసోత్సవాలను విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోషణ మాసోత్సవాలపై వివిధ శాఖల అధికారులతో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ నెలరోజుల పాటు జిల్లాలో విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ పోషకాహారం ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన ఆహారం, పోషణ పర్యవేక్షణపై గ్రామస్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు తూచడం, తల్లి దండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పోషకాహారం ప్రాధాన్యత వివరించడం, మగవారికి వంటల పోటీలు నిర్వహించడం, కిశోర బాలికలకు వైద్య పరీక్షలు వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తల్లిపాల ప్రాధాన్యత, కిచెన్ గార్డెన్ ఏర్పాటు, పరిశుభ్రత పాటించడం, పోషకాహారాల ప్రదర్శన ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు. విద్య, వైద్య, పంచాయతీరాజ్, మెప్మా, డిఆర్డీఓ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పోషణ మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జడ్పీ సీఈవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్‌లో

# సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజ్‌లో సోమవారం 9(T) BN NCC, కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన Combined Annual Training Camp-VIలో ప్రత్యేక సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఎన్సిసి క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, స్టాఫ్ అందరికీ ప్రస్తుత కాలంలో విస్తరిస్తున్న సైబర్ మోసాలపై అవగాహన కల్పిస్తూ కింది అంశాలను వివరించారు. APK Files ద్వారా జరిగే మోసాలు Digital Arrest, OTP Frauds, Fake Investment Apps, Loan Apps, Phishing Messages / Links,Part-time Job Frauds KYC Documents Misuse, Mule Bank Account Scams



మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అదేవిధంగా, మీ ప్రాంతంలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించాలనుకుంటే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు లేదా +918712665866 నంబర్‌కి కాల్ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమం అనంతరం, ఎన్సిసి అధికారులు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మందికి పైగా NCC క్యాడెట్లు పాల్గొని సైబర్ అవగాహనపై ఆసక్తిగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్, జ్యోత్స్న, సిబ్బంది రవి, మాధవి, వసీం అక్రమ్ పాల్గొన్నారు.



# ఘనంగా ఇంజనీరింగ్స్ డే...

**- ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ జన్మదిన వేడుకలు**

**సూర్య కరీంనగర్**

భారత రత్న, మహానీయ ఇంజనీరు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీరింగ్ డేను పురస్కరించుకొని, అలాగే కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు స్థానిక టీఎన్జీవోస్ సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం టీఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా నాయకులు, గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, పలు విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి కి పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల



పరిష్కారంలో ఆయన పోరాటస్ఫూర్తిని కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత బలంగా ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ కార్యదర్శి అరవింద్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మీందర్ సింగ్ సందీప్ హరికృష్ణ జిల్లా సహాధ్యక్షులు రవీందర్ రెడ్డి కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు ఇరుమల్ల శారద రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి నగేష్ గౌడ్ సునిత శైలజ సుస్మిత సుధాకర్ రెడ్డి పోలు కిషన్ నాగరాజు వెంకట్ రెడ్డి అజ్గరుద్దిన్ పాండు రాజు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ నాగుల అనిల్ పెన్నర్ల సంఘం అధ్యక్షుడు కేశవరెడ్డి లింగయ్య టీచర్ల హమీద్ రాజయ్య గౌడ్ లలిత మేరీ రెడ్డి స్వరూప నారాయణ రెడ్డి అల్లే శీను వంశీ పవన్ సంఘం నాయకులు కటకం రమేష్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రీయంబర్సుమెంట్ నిరసన

**- డిగ్రీ, పిజి కళాశాలల నిరవధిక బంద్**

**సూర్య కరీంనగర్**



రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్సుమెంట్, MTF నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అసోసియేషన్ ప్రకటించింది. పలుమార్లు ప్రభుత్వానికి వినతులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో, సెప్టెంబర్ 16 నుండి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పిజి కళాశాలలు నిరవధిక బంద్ చేపట్టనున్నట్టు శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల SUPMA సంఘం రిజిస్ట్రార్‌కు లేఖ ద్వారా తెలియజేసింది.

## క్రీడలకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి చేయూత

**- క్రీడా దుస్తుల పంపిణీ**

**సూర్య కరీంనగర్**




అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి.నరేందర్ రెడ్డి మండలంలోని క్రీడాకారుల సౌకర్యార్థం స్వయంగా తన నిధులతో క్రీడా టీ-షర్టులను ఎస్జీఎఫ్ కార్యదర్శి గన్నె లక్ష్మణ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాల్సిన అవసరం ఉందని, వారికి తగిన వనరులు, ప్రోత్సాహం అందిస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆయన సూచించారు. క్రీడా రంగ అభివృద్ధికి అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ తోడ్పాటునిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, క్రీడా సంఘాల ప్రతినిధులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక దొంగతనంపై లోక్ అదాలత్‌లో చర్యలు

**- 15 కేసుల్లో జరిమానా, స్వచ్ఛ భారత్ సేవ**

**సూర్య తిమ్మాపూర్**

లోక్ అదాలత్‌లో భాగంగా ఎల్ఎండి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 15 ఇసుక దొంగతనం కేసులపై విచారణ జరిపిన గౌరవ ఎక్సైజ్ మేజిస్ట్రేట్ బానోత్ రాజేశ్వర్, ప్రతి ఒక్కరికి రూ.8,000 జరిమానాతో పాటు ఒకరోజు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనే శిక్ష విధించారని ఎల్ఎండి కాలనీ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి ఈటల రాజేందర్

**సూర్య, వీణవంక**



బిజెపి కార్యకర్త అబ్దుల్ అఖిల్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ హుటాహుటిన వీణవంక మండలంలోని చల్లూరు గ్రామానికి విచ్చేసి పార్థివ దేహంపై పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చురుకైన కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరమని, అఖిల్ ఎప్పుడు తన వెంటే ఉండే వాడని, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వాడని, ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం నాకు ఎంతో చాలా బాధాకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ తమకు ఏ సమస్య వచ్చిన నేనున్నానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ది మల్లారెడ్డి, గౌతం రెడ్డి, దాసరపు ప్రభాకర్, ఎనిగంటి శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు త్రాగి హెూంగార్డ్ ఆత్మహత్య

**సూర్య, చొప్పదండి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్‌గా పని చేస్తున్న ముద్దసాని కనుకయ్య (46) ఆదివారం రాత్రి పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీస్‌లు తెలిపిన వివరాలు ప్రకారం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన కనుకయ్య కరీంనగర్‌లో హెూమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కనుకయ్య కొంత కాలంగా ఆర్థిక ఇబ్బదులతో సతమతం అవుతున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఇంట్లోనే పురుగుల మందు త్రాగి అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ఒక కూతురు, కొడుకు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గంట చక్రపాణికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ

**సూర్య కరీంనగర్**



అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి సోదరుడు ఘంటా అశోక్ సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా, సోమవారం కరీంనగర్ విద్యారణ్యపురిలో వారి నివాసానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘంటా అశోక్ సత్యనారాయణ చిత్రపటం వద్ద రాజేంద్రరావు నివాళులర్పించారు. అనంతరం ఘంటా చక్రపాణి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ సత్యనారాయణ మృతిపై గంట చక్రపాణినీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజేంద్ర రావు వెంట మాజీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - "ఉల్లాస్" నమోదులో ముందు వరుసలో కరీంనగర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం జిల్లా అధికారులతో పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021 ఫిబ్రవరి నుండి 27 వేల 580 దరఖాస్తులు రాగా 1810 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కోర్టు కేసుల వంటి కారణాలతో పరిష్కరించలేని ఇలాంటి దరఖాస్తులపై అర్జీదారుకు సమాచారం ఇస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. ఎక్కువ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు ఈ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన



దరఖాస్తులను ఆన్లైన్ లో విధిగా నమోదు చేయాలని అన్నారు.

### - "ఉల్లాస్" నమోదులో ముందు వరుసలో కరీంనగర్

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం ఉల్లాస్ లో భాగంగా జిల్లాలో 32వేల 777 మంది నమోదు లక్ష్యం నిర్ణయించగా 69 వేలా 958 మందిని ఈ కార్యక్రమంలో చేర్పించి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు, స్వయం సహాయక సంఘాల్లో బాలి కలు, వయోవృద్ధులు, దివ్యాంగులను చేర్పించడం వంటి కార్యక్రమాల్లోనూ జిల్లా ముందు వరుసలో ఉంది. హైదరాబాద్ తర్వాత స్థానంలో కరీంనగర్ ఉంది. దీంతో సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈనెల 17 నుండి వచ్చే నెల 2 వరకు జిల్లాలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

### - "ప్రజావాణి"కి 387 దరఖాస్తులు

"ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 387 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు పాల్గొన్నారు.

# ఏఐ వాడకం వల్ల మెరుగైన ఫలితాలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఏఐ వాడకం వల్ల పశుసంవర్ధక శాఖలో మెరుగైన రోగ నిర్ధారణ, చికిత్స సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖ లో ఏఐ టూల్స్ వినియోగం పై కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏఐ టూల్స్ వినియోగించి తయారుచేసిన యాప్ లో పశువుల వివరాలను అప్డేట్ చేయడం ద్వారా ప్రతి పశువుకు సంతాన ఉత్పత్తి అధికంగా కావడానికి చేపట్టాల్సిన చర్యలు, వాటికి సకాలంలో అందించాల్సిన మందుల వివరాలు ఎప్పటికప్పుడు ఏఐ గుర్తు చేస్తుందని అన్నారు. మరియు పశువు మొక్క ఏద సకలం లో గుర్తించి కృత్రిమ గర్భ ధారణ చేసి మేలు రకమైన ఆడ దూడలను ఉత్పత్తి చేయవచ్చు. మరియు గర్భ కోశ వ్యాధులను గుర్తించి పశువులలో వచ్చే గొడ్డు మోతు తనాన్ని నివారించి పశు ఆరోగ్యాన్ని కాపాడ వచ్చు. రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ గా పశుసంవర్ధక శాఖ పరిధిలో క్యాటిల్ హెల్త్ మానిటరింగ్ ఇంటెలిజెన్స్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. క్యాటిల్ సంబంధించి హెల్త్, ఇతర వివరాలను అప్ డేట్ చేస్తూ 9 నెలల కాలంలో ఈ యాప్ ను తయారు చేయడం జరిగిందని అన్నారు. మంథని నియోజకవర్గం లో, పెద్దపల్లి జిల్లాలో ఉన్న 4 మండలాల పరిధిలో పైలెట్ క్రింద ఈ యాప్ ను అమలు చేసి మంచి ఫలితాలు సాధించామని అన్నారు. పశువుల సంబంధించి సమాచారం ఎంత సేకరించి నమోదు చేయగలిగితే ఏఐ



టూల్స్ అంత మెరుగ్గా పని చేస్తాయని అన్నారు. పశుసంవర్ధక శాఖ పరిధిలో ఏఐ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలని, పాడే రైతులతో చర్చించి మెరుగైన ఫలితాలు సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆరోగ్య వైద్య రేఖ అనే లోగోను ఆవిష్కరించారు. అనంతరం సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. విజయ్ భాస్కర్, నీర్ సంస్థ సీఈవో జయ శంకర్, డా. రామ్ చందర్ , పశు వైద్య అధికారులు, గోపాల మిత్రులు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల రవాణా కష్టాలకు చెల్లు

## - కరీంనగర్ మెడికల్ కాలేజీకి బస్సును అందజేసిన కేంద్ర మంత్రి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు రవాణా కష్టాలు తొలిగిపోయాయి. విద్యార్థుల కష్టాలను తొలగించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. విద్యార్థుల రవాణాకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు బస్సును అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధులతోపాటు దాతల నుండి సేకరించిన నిధులతో బస్సును ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అందజేశారు. ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయం వద్ద మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో నూతన బస్సుకు కొబ్బరి కాయ కొట్టి పూజలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఆ బస్సులో కేంద్ర మంత్రి కొద్ది దూరం ప్రయాణించారు. వాస్తవానికి కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే మెడికల్ కాలేజీ విద్యార్థులుండే హాస్టళ్లు మాత్రం వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నాయి. బాలికలకు తీగలగుట్టపల్లిలో, బాలురకు సీతారాంపూర్,



దుర్గమ్మగడ్డలో హాస్టళ్లు ఉండటంతో అక్కడి నుండి మెడికల్ కాలేజీకి వచ్చేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి ఇదే విషయంపై మొరపెట్టుకున్నారు. తప్పనిసరిగా మీ ఇబ్బందులను తీరుస్తానని హామీ ఇచ్చిన బండి సంజయ్ ఇచ్చిన మాట ప్రకారం...ఈ రోజు ఎంపీ లాడ్స్ తోపాటు దాతల సహకారంతో నూతన బస్సును మెడికల్ కాలేజీకి అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో ఉన్న ఇబ్బందులను స్వయంగా కేంద్ర మంత్రి సంజయ్ విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి సమస్య ఉందని పేర్కొనగా కాలేజీ, హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని చెప్పగా... ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆ బాధ్యత తాను తీసుకుంటానని, త్వరలోనే ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కరెంట్ లేనప్పుడు మెడికల్ కాలేజీ చీకట్లో మగ్గుతోందని, ఇబ్బంది అవుతోందని విద్యార్థుల పేర్కొనగా అతి త్వరలోనే జనరేటర్ కొనుగోలు చేసి అందజేస్తానని ప్రకటించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణను నెలరోజుల్లో మరో మంచి భవనంలోకి మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమయ్యే వ్యయాన్ని తాను భరిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. బండి సంజయ్ ఉదారతను మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు ప్రశంసిస్తున్నారు. తాము పడుతున్న కష్టాలను గుర్తించి సాయం చేసేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రికి మెడికల్ కళాశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజావాణిలో పురుగుల మందు తాగిన వృద్ధుడు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కన్న కొడుకు, కోడలు పట్టించుకోవడంలేదని ఓ వృద్ధుడు ప్రజావాణిలో ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన అజ్మీర విఠల్ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వెంటనే స్పందించిన సిబ్బంది అతని నుండి పురుగుల మందు డబ్బా లాక్కొని సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా తన కొడుకు నరేష్ తమని పోషించడం లేదని విఠల్ భార్య వీరవ్వ ఆరోపిస్తోంది. కన్న కొడుకు ఇంట్లో నుంచి వెళ్లగొట్టి తమను చంపుతానని బెదిరిస్తున్నాడని, పెద్దమనుషులు, పోలీసుల సమక్షంలో మాట్లాడినా తమకు న్యాయం జరగడం లేదని వృద్ధురాలు వాపోయింది.

# రాజన్న ఆలయ భక్తుల రక్షణకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు

## - జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆలయ భద్రత, భక్తుల ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాలసిన భద్రత ఏర్పాట్లపై వివిధ శాఖల సమన్వయంతో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూవేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాన్ని పూర్తి చేసుకునుల ఏర్పాట్లు చేయాలని ఆలయాల అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణం,గోపుర ద్వారాలు, క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వీధులలో సీసీ కెమెరాలను విస్తృతంగా అమర్చాలన్నారు. భక్తులు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తూ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ప్రధాన రహదారుల్లో డైవర్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బంది నియమించి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రి రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య , ఆలయ ఈవో ఎల్ రమాదేవి , ఆలయ ఉద్యోగులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పాలపొంగు వలె... మా"నీరు"

# జలసోయగం...

### - రెండోసారి మళ్ళీ పరవళ్లు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం రెండోసారి మళ్లీ పరవళ్ళు తొక్కుతోంది. కామారెడ్డి జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పల్వంచ వాగు ద్వారా భారీగా వరద నీరు వచ్చి మత్తడి దుంకుతోంది. సోమవారం మా" నీరు "పాల పొంగు వలె మత్తడి మీదుగా నీరు పరవళ్ళు తొక్కుతూ.. ప్రయాణికులకు, సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతోంది.

# ప్రజాస్వామ్యం - ప్రజల విశ్వాసం, పరిరక్షణ - పౌరుల కర్తవ్యం

**(అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా సూర్య ప్రత్యేక సంపాదకీయం)**



ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం గా ప్రపంచ దేశాలు జరుపుకుంటాయి.ఇది కేవలం ఒక ఉత్సవం కాదు,ప్రజాస్వామ్య విలువను ఆత్మపరిశీలన చేసుకునే దినం.ప్రజాస్వామ్యం అనగా కేవలం ఓటు వేసే హక్కు మాత్రమే కాదు,అది ప్రజల విశ్వాసం,హక్కులు,కర్తవ్యాలు, స్వేచ్ఛ, సమానత్వం,న్యాయం, పారదర్శకత, బాధ్యతా యుత పాలన వంటి విలువల సమ్మేళనం.
ప్రజాస్వామ్యం నిలబడేది కేవలం రాజ్యాంగం వల్లగాని,ఎన్నికైన ప్రభుత్వాల బలం మీద కాదు,ప్రతి పౌరుడు తన పాత్రను ఎంత బాధ్యతగా నిర్వర్తిస్తాడన్నదే ప్రజాస్వామ్య స్థిరత్వానికి మూలం.
అయితే నేటి వాస్తవ పరిస్థితులు ఆ విలువలకు సవాళ్లు విసురుతున్నాయి.రాజకీయ ధృవీకరణ పెరిగిపోవడం,అవినీతి విస్తరించడం,మాధ్యమాలు వక్రీకరించబడటం,సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం జరగడం ప్రజాస్వామ్య పునాదులను కదిలిస్తున్నాయి.ముఖ్యంగా యువతలో పౌరచైతన్యం తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం.ప్రజాస్వామ్యం కేవలం శాసనసభల్లోనో,పార్లమెంట్లలోనో ఉండదు,అది ప్రతి పౌరుని గుండెల్లో నాటుకోవాలి.
ప్రజాస్వామ్యం బలపడటానికి కేవలం చట్టాలు సరిపోవు.ప్రజలు నిబద్ధతతో పాలనలో భాగస్వాములు కావాలి. పాలకులు నైతిక విలువలను పాటించాలి.మీడియా నిజానిజాలను వెలుగులోకి తెచ్చే దీపస్తంభంలా నిలవాలి.పౌర సమాజం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.
ప్రజాస్వామ్యం ఇచ్చేది హక్కులు మాత్రమే కాదు, కర్తవ్యాల బాధ్యతలు కూడా.దేశ మనుగడ,స్వేచ్ఛ పౌరుల చేతుల్లోనే ఉంది.ఆ విలువలను కాపాడటం ప్రతి పౌరుని పవిత్ర కర్తవ్యం.
ప్రపంచం ఎన్నో విప్లవాలను,ఎన్నో యుదాలను,ఎన్నో త్యాగాలను చూసింది.వాటి ఫలితంగా వచ్చిన ప్రజాస్వామ్యం ప్రజలకు ఆరాధ్యమైన ఆస్తి.దాన్ని కాపాడటమే దేశ భవిష్యత్తు.
ప్రజాస్వామ్యం బలపడితేనే దేశం బలపడుతుంది,ప్రజాస్వామ్యం క్షీణిస్తే దేశం క్షీణిస్తుంది.ప్రజాస్వామ్యాన్ని కేవలం ఒక వ్యవస్థగా కాకుండా,ఒక జీవన విధానంగా స్వీకరించాలి, అనుకరించాలి,ఆచరించాలి.
అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచం మొత్తం ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ చర్చిస్తుంటే,మన పొరుగు దేశాల పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నేపాల్, బంగ్లాదేశ్,శ్రీలంక దేశాల్లో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ సంఘటనలు ప్రజాస్వామ్య మూలాలను వణికిస్తున్నాయి.ప్రజల ఆశలు,విశ్వాసాలు కుదేలవుతుండగా,అధికార దాహం ప్రజాస్వామ్యాన్ని క్రమంగా క్షీణింప జేస్తోంది. రాజ్యాంగం అమలులోకి వచ్చి ఎనిమిదేళ్లు గడవకముందే నేపాల్‌లో ప్రభుత్వాల మార్పులు వరసగా చోటు చేసుకోవడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోంది.రాజకీయ పార్టీలు జాతీయ ప్రయోజనాల కంటే అధికార కుర్చీ కోసం పోరాడుతూ ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్నాయి.ప్రజల సమస్యలు పక్కనపెట్టి కూటమి రాజకీయాలు,లోబడ్డ ధోరణులు పెరగడం ప్రజాస్వామ్య స్థిరత్వానికి పెద్ద పెనుముప్పుగా మారాయి.ఇటీవల బంగ్లాదేశ్‌లో విద్యార్థి ఉద్యమాలు,నిరసనలు హింసాత్మకంగా మారాయి. ప్రభుత్వ నిరంకుశ వైఖరి, మాటల స్వేచ్ఛపై నియంత్రణ,ప్రతిపక్షానికి అవకాశాలు ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి.ఓటు హక్కు స్వేచ్ఛ లేకపోవడం, ఎన్నికలపై అనుమానాలు పెరగడం ప్రజాస్వామ్య వ్యవస్థను కేవలం పేరు పరంగా మార్చేస్తోంది. ప్రజలు తమ స్వరాన్ని వినిపించుకోవడానికి వీధులపైకి రావాల్సిన పరిస్థితి రావడం ప్రజాస్వామ్య పతనానికి సంకేతం.శ్రీలంకలో ఆర్థిక దివాళా కేవలం ఆర్థిక వ్యవస్థను మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని కూడా కుదిపేసింది.ప్రభుత్వాల వైఫల్యం, అవినీతి,ప్రజల అవసరాలను పట్టించుకోకపోవడం కారణంగా విప్లవాత్మక నిరసనలు చెలరేగాయి.ఆ నిరసనలు అధికారుల రాజీనామాలకు దారి తీసినా,స్థిరమైన ప్రజాస్వామ్య పాలన ఇంకా దూరంగానే ఉంది.ఆకలి, నిరుద్యోగం,నిరాశలతో ఉన్న ప్రజలు ప్రజాస్వామ్యంపై నమ్మకం కోల్పోవడం ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నిస్తోంది.
ప్రజాస్వామ్యం అనేది పుస్తకాలలో మాత్రమే ఉండే సిద్ధాంతం కాదు,అది ప్రజల శ్వాస,వారి ఆశలు, హక్కులు,భవిష్యత్తు.కానీ అధికార పిపాస,అవినీతి, అస్థిరత,నిరంకుశ వైఖరులు ఈ పవిత్రమైన వ్యవస్థను లోపల నుంచే కుదేలు చేస్తున్నాయి. నేపాల్‌లో రాజకీయ అస్థిరత, బంగ్లాదేశ్‌లో ప్రజల అణచివేత,శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం"ప్రజాస్వామ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే అది క్షీణించి ప్రజల చేతుల్లోనే బూడిదవుతుంది"అన్న సంకేతాన్ని అందించింది. ప్రజాస్వామ్యాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే దేశ భవిష్యత్తునే ప్రమాదంలోకి నెట్టడమే అన్న హెచ్చరిక గుణపాటాన్ని ప్రపంచ ప్రజాస్వామ్యాలకు అందిస్తుంది.
ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికలతో నిలబడదు,అది ప్రజల విశ్వాసం,నాయకుల నిజాయితీ,పౌరుల చైతన్యంతోనే బలపడుతుంది..



**- ముల్కల కుమార్**

**8919422721**

# సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు పోషణ మహోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

చిన్నారుల మహిళలకు పోషకాహారం పై అవగాహన కల్పించేందుకు ఈనెల 17 నుంచి అక్టోబర్ 16 వరకు సమగ్ర శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జంక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించడంతోపాటు చక్కెర ఉప్పు నూనెల వాడకం పరిమితి పై ప్రచార కార్యక్రమాలు జరిపించిన ఉన్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రతి సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ప్రాజెక్టుకు రూపాయలు రూ 30 వేలు జిల్లాకు రూ 50 వేల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు వివరించారు.వోకల్ ఫర్ లోకల్' నినాదంతో గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహిస్తామని చిన్న పిల్లలకు మెరుగైన ఆహారపు అలవాట్లు అలవర్చుతామని తెలిపారు. పోషణ మాసం %--% జిల్లా స్థాయి సమన్వయ సమావేశం కార్యక్రమము కలెక్టరేట్ కార్యాలయంలో సంబందిత అధికాలతో సమీక్ష నిర్వహించారు.జగిత్యాల జిల్లాలోని "మహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో "పోషణ అభియాన్ పథకం ద్వారా గ్రామా స్థాయి ,మండల స్థాయి ,జిల్లా స్థాయిలలో పొషణ్ అభియాన్ పై పలు కార్యక్రమాలు చేపడుతున్నారు అందులో ముఖ్యంగా " తెలంగాణలోని పౌష్టికాహార లోపాన్ని పిల్లలలో, గర్భిణిలలో, బాలింతలలో నివారించడం రక్త హినతను ,తగ్గించడం




రక్తహినతను, డయేరియ, మంచినీరు, పరిశుభ్రత,పారిశుధ్యం,పౌష్టికాహారం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించేలా ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతున్నది గ్రామా ప్రజల్లో చేతన్యం కలిగించుటకు "జన ఆందోళన్" కార్యక్రమాలను,అవగాహన కార్యక్రమాలను,ఇంటింటికీ అంగానివాడి కౌన్సిలింగ్ సేవలను చేపట్టడం జరుగుతున్నది. ఇందులో బాగంగానే ప్రతి సంవత్సరం పోషణ మాసం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మామిడాలపల్లి గ్రామంలో నల్లల దేవేందర్ రెడ్డి కి రూ. 24,000, కర్ర భగవాన్ రెడ్డి కి రూ. 58,500, పెంచాల అన్నపూర్ణ కి రూ. 44,500 తెలంగాణ ప్రభుత్వ ఎమ్మెల్సీ, పిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ బల్మూరి వెంకట్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలేష్, గుండేటి మహేష్, దాసారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫేర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఓం కన్వెన్షన్ లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండి హాజీముద్దీన్ మాట్లాడుతూగ్రామీణ ప్రాంత ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కొత్త కొత్త కెమెరాలు, టెక్నాలజీలు, ఏఐ టెక్నాలజీ వంటి అంశాలను నేర్చుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంత మరియు పట్టణ ప్రాంత ఫోటో వీడియో గ్రాఫర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెంజర్ల తిరుపతి యాదవ్, మహమ్మద్ షాదుల్, ఉపాధ్యక్షులు మారోజు కుబేర స్వామి, షాడా శేఖర్ రెడ్డి, మారోజు నరసింహాచారి, బసవపురం కృష్ణ, వేముల శ్రీధర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రజావాణికు వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో 185 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 61, డీఆర్డీఏ కు 44, హౌసింగ్ శాఖకు 25, ఉపాధి కల్పన కార్యాలయం, ఎస్డీసీ కార్యాలయానికి 8 చొప్పున, విద్యా శాఖ, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 6 చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారికి 5, ఎస్పీ, జిల్లా లైబ్రరీ సెక్రటరీ, జిల్లా వైద్యాధికారికి మూడు చొప్పున, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఈడీఎంకు రెండు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఏడీ ఎస్ ఎల్ ఆర్, డీఐఈఓ, సీపీఓ, సెస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ ఆర్ అండ్ బీ, ఎస్ఆర్ఆర్ టెంపుల్ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న ప్రజా పాలన దినోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఈనెల 17న తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నిర్వహించే ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేయనున్న కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ముందుగా పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించనున్నారని, అనంతరం జాతీయ జెండాను ఎగురవేస్తారని కలెక్టర్ వెల్లడించారు. ప్రజా పాలన దినోత్సవం అని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఎండి. అఖిల్ పాషా అనే వ్యక్తి ఆదివారం గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసి మృతుడి కుమారునికి రూ. 5000 ఆర్థిక సహాయం అందజేసి తన మంచి మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నల్ల కొండారెడ్డి, వీణవంక మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, చల్లూరు మాజీ ఎంపిటిసి ఎలవేని సరిత - మల్లయ్య, ముదిగంటి విద్యా సాగర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోహెల్, బండారి అనిల్ పాల్గొన్నారు.

# బాధ్యత లేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థుల, ఉద్యోగుల ఆగ్రహం తప్పదు

## - ముందు చూపు లేకనే యూరియా కొరత - ఇతరుల పై నెపం నెట్టడమే రేవంత్ రెడ్డికి తెలుసు

## - మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్

**సూర్య, హుజురాబాద్:**

నా రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని నేను చూడలేదని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపుతుండడంతో అన్యాయానికి గురైన విద్యార్థులు, ఉద్యోగుల ఆగ్రహానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురికాక తప్పదని మల్కాజ్ గిరి ఎంపి, బిజెపి జాతీయ నాయకులు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలం చెందిందని అన్నారు. కాలేజీలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను ప్రభుత్వం చెల్లించకపోవడంతో వారు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, కనీసం తమకు ఇచ్చిన టోకెన్ల కు సంబంధించిన డబ్బులు అయినా ఇవ్వాలని డిమాండ్ చేసిన ప్రభుత్వం స్పందన లేకపోవడం దారుణం అన్నారు. నాలుగు సంవత్సరాల నుండి బకాయిలు ఉన్నాయని, వాటిలో కొంత తీర్చాలని, గత కొంత కాలంగా ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వంతో మొత్తుకున్నప్పటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలతో అదరగొట్టాడు తప్ప.... పనులు చేయడం లేదన్నారు. పత్రికల్లో ప్రధాన శీర్షికలో వార్తలు వస్తున్నాయని మురుస్తుంది తప్ప వాస్తవంగా తమ పరిపాలనలో ఎన్ని తప్పులు ఉన్నాయో చూసుకోని గుడ్డి ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వంకు సంబంధించిన బకాయిలను తాము చెల్లించము అని చెప్పడం అవివేకమని, ప్రభుత్వంలో ఎవరు ఉన్నప్పటికి బకయిలను చెల్లించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రభుత్వం నిరవధికంగా నడిచే ప్రక్రియ అని, ఆ ప్రక్రియ ఎప్పుడూ కొనసాగడం ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సి, ఎస్టి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లిస్తుందని అన్నారు. తెలంగాణలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు



ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని, చెల్లింపులు లేకపోవడం వల్ల దేశంలో ఉన్న విద్యార్థులకు, విదేశాలకు వెళ్ళే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చాలా నష్టం చేస్తుందన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో బిసి విద్యార్థులకు వంద శాతం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తా అని హామీ ఇచ్చి పాత విధంగా కూడా ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో భారీ సంఖ్యలో ప్రభుత్వ కాలేజీలు మూతబడ్డాయని, ప్రైవేట్ కాలేజీలకు డబ్బులు చెల్లించకపోవడంతో జీతాలు లేక అవస్థలు పడి అందులో పని చేసే చిన్న ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.

**- ముందు చూపు లేక యూరియా కొరత.....**

అన్నం పెట్టే రైతన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదని, రైతులకు ఎంత యూరియా అవసరముంటుంది....? ఎలా తేవాలి..? అన్న విషయాల పట్ల ప్రభుత్వానికి స్పష్టత లేకపోవడం వలనే కొరత ఏర్పడిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎరువుల కోసం, విత్తనాల కోసం రైతులు లైన్లు కట్టిన సందర్భాలు ఉండేవని, తర్వాత వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని క్రమక్రమంగా తగ్గిస్తూ యూరియాకు కొరత లేకుండా చేసిందన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవగాహన లేకుండా బాధ్యతారాహిత్యంతో ఉండడం వల్లనే యూరియా కొరత రైతులకు ఏర్పడిందని అన్నారు. రాష్ట్రానికి ఎంత కావాలో.... ఎలా తెచ్చుకోవాలో అవగాహన లేని రాష్ట్ర ప్రభుత్వం తమ తప్పులను కేంద్ర ప్రభుత్వ మీద నెట్టడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. కేంద్రంపై పెట్టడం కాకుండా మనకు కావలసిన మన రైతులు ఇబ్బంది పడకుండా ఎలా యూరియా తెచ్చుకోవాలో.....? ప్రణాళిక ఉండాలన్నారు. మాటలకు, చేతలకు కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు పొంతన లేదని, గారెడీలు చేసి, మీడియా ను మేనేజ్ చేయడం కాదు.... గ్రామాల్లో రైతుల కష్టాలు తెలుసుకోవాలని ఆయన రేవంత్ రెడ్డికి హితవు చెప్పారు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు స్టాక్ పెట్టుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాదే అని స్పష్టం చేశారు. వర్షాలు విస్తారంగా పడ్డాయని, కాబట్టి యూరియా అవసరం పెరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భేశజాలకు పోకుండా యూరియా కొరతను రైతులకు కలగకుండా చూసుకోవాలన్నారు. గ్రూప్ - 1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, నిరుద్యోగులు రోడ్డెక్కారని, ఒకటే హాల్ లో ఉన్న నిరుద్యోగులు గ్రూప్ - 1 కు ఎంపికైతే నిర్వహణ ఎలా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. గ్రూప్ - 1 అవకతవకలు చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన పాత నోటిఫికేషన్ తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తున్నారని, కొత్త నోటిఫికేషన్లు ఏమి లేవని, జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఆ మాటే మర్చిపోయారని అన్నారు. ఔట్ సోర్సింగ్, గెస్ట్ లెక్చరర్ లకు గత ఎనిమిది నెలల నుండి జీతాలు లేవని ఎంపి, ఎమ్మెల్యేలకు ఒక్క నెల జీతం రాకపోతే విలవిలలాడుతం, ఎనిమిది నెలల నుంచి జీతాలు రాని చిన్న ఉద్యోగుల పరిస్థితి ఏంటి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభ, బిజెపి నాయకులు గౌతం రెడ్డి, బండి కళాధర్, వెంకట్ రెడ్డి, సంపత్ రావు, సురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కరుణాకర్, సురేందర్, రాజు, సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యాం, తిరుపతి, బింగి కరుణాకర్, ముచ్చ సమ్మిరెడ్డి, రత్నాకర్, నల్ల సుమన్ మాడ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్ ఆఫీస్‌ను ముట్టడించిన పెన్షన్ దారులు

**సూర్య, వీణవంక**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం వీణవంక మండల విహెచ్పిఎస్ ఇంచార్జి అంతడుపుల సంపత్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, చేయూత పెన్షన్ దారులు, కొత్త పెన్షన్ దారులు తహశీల్దార్ కార్యాలయంను ముట్టడిం చారు. వీణవంక మండల కేంద్రంలో ప్రతి వార్డు నుండి లబ్ధిదారులు విచ్చేసి ఈ కార్యక్రమంను విజయవంతం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వృద్ధులకు, వితంతు వులకు 2,000 నుండి 4,000 వరకు, వికలాంగులకు 4,000 నుండి 6,000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ప్రభుత్వాన్ని ఆరోపించారు. రాబోయే స్థానిక ఎన్నికలల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రమేష్ మాదిగ, విహెచ్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జి దేవినూరి రవీందర్,ఎమ్మార్పిఎస్ వీణవంక మండల ఇంచార్జి మోరే అరుణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కండె మహేందర్, సీనియర్ నాయకులు మారాముల్ల ప్రభు, సీనియర్ నాయకులు దాసరపు అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు దాసరపు ప్రభాకర్, మాజీ జెడ్పీటిసి, వీణవంక వికలాంగులు, వృద్ధులు, వితంతువులు తదితరులు పాల్గొన్నారు.

# మరింత అందుబాటులో బిఎస్ఎన్ఎల్ సేవలు

**సూర్య, హుజురాబాద్**




నేటి పోటీ ప్రపంచంలో వినియోగదారులకు బిఎస్ఎన్ఎల్ సంస్థ తమ సేవలను మరింత అందుబాటులోకి తీసుకొని రావడానికి అనేక కొత్త కొత్త పథకాలను ప్రవేశ పెడుతుందని హుజురాబాద్ బిఎస్ఎన్ఎల్ ఎస్డిఇఏ విజయ చందర్, జేటిఓఎం విష్ణు ప్రసాద్ లు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు ఉచిత బిఎస్ఎన్ఎల్ సిమ్ముల పంపిణి ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు బిఎస్ఎన్ఎల్ సిమ్ములను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి టెలికాం రంగంలో అనేక చరవాణి సంస్థలు ఉన్నాయని అన్నారు. బిఎస్ఎన్ఎల్ కస్టమర్లకు మరింత చేరువ కావడానికి కొత్త కొత్త ప్లాన్ లను ప్రవేశపెట్టి కస్టమర్లను ఆకట్టుకుం టుందన్నారు. తక్కువ ధరకు 4జి సేవలు అందించడమే కాకుండా నెలవారి రీఛార్జిలు కూడా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సంస్థ నిర్ణయించిందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్ కలిగి ఉండడం ప్రతి ఒక్కరికి సర్వసాధారణమని అన్నారు. మరికొందరికి అత్యవసరమని అన్నారు. అందరి అవసరాలు గుర్తించి వారికి అందుబాటులో ఉండే ప్లాన్లను బిఎస్ఎన్ఎల్ ప్రకటించిందని అన్నారు. ఇప్పుడు మార్కెట్ లో బిఎస్ఎన్ఎల్ కస్టమర్ల సంఖ్య పెరుగుతుందని అన్నారు. దీనితో పాటు వైఫై కనెక్షన్లు కూడా తక్కువ నెలవారి రుసుముతో ప్రజలకు అందిస్తున్నట్లు వారు తెలిపారు. కేవలం 39 రూపాయలకు వైఫై కనెక్షన్ తో పాటు పలు టివి ఛానల్ కూడా వస్తాయని అన్నారు. కొన్ని ఓటిటి ఛానళ్లు కూడా అందిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలకు చౌక ధరలలో సెల్ ఫోన్ సేవలు అందిస్తున్న బిఎస్ఎన్ఎల్ సంస్థను ఆదరించాలని కోరారు.

# భవన కార్మికుల వెల్ఫేర్ బోర్డు జీవో 12 ను సవరించాలి

## - రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్




**సూర్య సిరిసిల్ల టౌన్**

బిల్డింగ్,అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా 3వ మహాసభలు సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ శివాలయం టెంపుల్ ఆవరణలో ఏర్పాటు చేశారు.మహాసభకు ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ హాజరైనారు.వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నారని నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న కార్మికుల సంక్షేమం కొరకు చేపట్టిన అనేక ఐక్య పోరాటల ఫలితంగా 1996 భవన నిర్మాణ కార్మిక చట్టం ఏర్పడిందని అన్నారు.దేశవ్యాప్తంగా ఈ వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను సాధించుకున్నామని తెలిపారు.వెల్ఫేర్ బోర్డులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నూతన విధానాల వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల వలన నిర్మాణరంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు సరియైన ఉపాధి లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను పక్కదారి పట్టించే విధంగా వెల్ఫేర్ బోర్డు స్కీంలకు సంబంధించి ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పే విధంగా తీసుకొచ్చిన జీవో 12 వలన కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందనీ ప్రభుత్వం జీవో 12ని సవరించాలని లేనియెడల రానున్న రోజుల్లో కార్మికులందరినీ ఐక్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, యూనియన్ అధ్యక్షులు మిట్టపల్లి రాజమల్లు, కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి,కమిటీ సభ్యులు గీస బిక్షపతి,గురజాల శ్రీధర్,కోల శ్రీనివాస్, ఈసంపెల్లి రాజెలయ్య,గుంటుకు నరేందర్, సావనపల్లి ప్రభాకర్,భూక్య వెంకటి,అశోక్, నరసింహులు, అంజయ్య, రాజు,రాములు,బాలవ్వ, నరసయ్య, మల్లేశం, నర్సవ్వ, లక్ష్మి,లలిత,మౌనిక, బాబు,రవి,దేవయ్య,శ్రీనివాస్,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# హెచ్ఎంఎస్ నాయకులకు మతి భ్రమించింది

## - ఐఎన్టీయూసీ నాయకులపై అబద్ధ ప్రచారం మానుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



హెచ్ఎంఎస్ నాయకులకు మతి భ్రమించిందని, తెలంగాణ రాష్ట్రంలో అవినీతి మారుపేరుగా మారిన కల్వకుంట్ల కుటుంబం కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఐఎన్టీయూసీ ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల హెచ్ఎంఎస్, జాగృతి నాయకురాలు కవిత సింగరేణి భవనానికి వచ్చినప్పుడు రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు చైర్మన్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ పారిపోయారని చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అజ్ఞానం, వాస్తవం విరుద్ధమన్నారు. మా జనక్ ప్రసాద్ ని ఎవరైనా అనడం అంటే %-% ఆకాశం మీద ఉమ్మి వేయడం లాంటిదే అని అన్నారు. హెచ్ఎంఎస్, జాగృతి నాయకులు వాస్తవాలు తెలియక అజ్ఞానంగా మాట్లాడడం మానుకోవాలని, లేకపోతే కార్మిక క్షేత్రంలో శిక్ష పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ లు నరేండ్ల శ్రీనివాస్, సాయి కృష్ణ, మంగయ్య, ఫిట్ సెక్రటరీలు రవి, సర్వన్ తేజవత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన లభించిందని ట్రస్ట్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి 250 మందికి పైగా ప్రజలు చికిత్సలు జరిపించుకున్నారు. మానవ శరీరంలో కళ్లు అత్యంత విలువైన భాగాలని, వాటి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చూపు మందగిస్తే ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కంటి సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని వారు అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న ప్రజలు జయన్న ఫౌండేషన్, శంకర ఐ హాస్పిటల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అత్యంత ఉపయోగపడే ఉచిత నేత్ర వైద్య శిబిరాలు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

# సమస్యలపై కదం తొక్కిన సింగరేణి రిటైర్డ్ కార్మికులు

## -సెంటినరీ కాలనీలో భారీ ధర్నా

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి రిటైర్డ్ కార్మికులు సమస్యల పరిష్కారం కొరకు కదం తొక్కారు. సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా లో సోమవారం సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ కార్మికులు ఆర్ అండ్ బి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని నినాదం చేశారు. కనీసం రూ.15 వేలు పెన్షన్ ఇవ్వాలని, డిఏ తో కూడిన ఫెన్షన్ ఇవ్వాలని, వైద్య సదుపాయాల ఖర్చు రూ.25 లక్షల వరకు పెంచాలని, మాజీ కార్మికుల గ్రాట్యుటీ 01.01.2017 నుంచి అమలు చేయాలని, సిపిఆర్ఎంఎస్ ద్వారా వైద్యం చేయించుకునే మాజీ కార్మికులకు హాస్పిటల్ లలో వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య, ఉపాధ్యక్షులు వేగోళపు మల్లయ్య గౌడ్, చెలుకల జవహర్, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, ట్రెజరర్ వంగ రాజసమ్మయ్య, పాములశేషు, తోట మొండయ్య, జగదీశ్, ఐలయ్య, సలీం, రాజేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, నాగన్న, రంగిశెట్టి వెంకన్న, మాసపత్రి రవీందర్, పదాల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ పని తీరుపై రైతు అసహనం

**సూర్య, వీణవంక**



ఎమ్మార్వోలను, సిబ్బందిని మార్చిన వీణవంక ఎమ్మార్వో ఆఫీస్ పనితీరు మారకపోవడం, నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని యువ రైతు హరీష్ వర్మ అప్పని ఆవేదన వ్యక్తం చేశాడు. గత నెల 26న మీసేవ ద్వారా చిన్న, సన్న కారు రైతు అప్లికేషన్ చేసి ఎమ్మార్వో ఆఫీస్ కు మీసేవ ద్వారానే పంపించడం జరిగిందని, ఇప్పటికి రాలేదని, మీసేవ సెంటర్ ను సందర్శిస్తే ఎమ్మార్వో ఆఫీస్ లో అప్రూవల్ కాలేదని చెప్పడంతో ఎమ్మార్వో ఆఫీస్ సందర్శించగా ఆర్ఐ ని కోరితే సెక్షన్ ఆఫీసర్ ని ఫైల్ చూడమని చెప్పగా ఎంత వెతికినా ఆఫీసులో అప్లికేషన్ ఫామ్ లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు. దీనిపై సబ్ తహల్దార్ ని విచారణ కోరగా ఇంకో అప్లికేషన్ తీసుకొచ్చుకోమని నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చాడని అన్నారు. ఈ విషయం పై డిప్యూటీ తహశీల్దార్ ను వివరణ కోరగా ఫైలు నా దగ్గరికి రాలేదంటూ గిర్దావర్ చూసిన తర్వాత నా దగ్గరికి వస్తుందని, అప్పుడు దానిపై నేను సైన్ చేస్తానని తెలిపారు. మిస్ అయి ఉంటే మరొక అప్లికేషన్ తీసుకువస్తే చేస్తానని చెప్పడం జరిగిందని అన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య, పెగడపల్లి**



మండలం లోని నంచర్ల గ్రామంలో సోమవారం అంగ న్వాడీ కేంద్రం నూతన భవన నిర్మాణ పనులకు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ బూర రాములు గౌడ్ శంకుస్థాపన చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో భవన నిర్మాణ పనులకు రూ.12 లక్షల నిధులు మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ రాములు గౌడ్ మాట్లాడుతూఅంగన్వాడీ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి పిల్లలకి అందుబాటులో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ షంషేర్ అలీ, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, స్థానిక నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, కుంటాల అంజయ్య, కుంటాల బాబు, సాయిళ్ళ రాకేష్, సూర అంజి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపు అమలు చేయాలని ఎంపీఆర్ఐఓ వినతి

**సూర్య ముత్తారం**



పెన్షన్ల పెంపు అమలు చేయాలని ఎంపీఆర్ఐఓ తాసిల్దార్ కు వినతిపత్రం. మందకృష్ణ మాదిగా పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీని గుర్తు చేస్తూ, వికలాంగుల ఆసరా పెన్షన్ల పెంపు కోసం ఎంపీఆర్ఎస్, విహెచ్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముత్తారం మండల తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించబడింది. ఈ సందర్భంగా, చందు మాదిగ ఎమ్మెస్పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, కాసిపేట మధునయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ముత్తారం మండల అధ్యక్షులు ముందుండి వినతి పత్రాన్ని సమర్పించారు. వారు మాట్లాడుతూ ఆసరా పెన్షన్లు రూ.2000 నుంచి రూ.4000కి, వికలాంగులు రూ.4000 ఉన్నవారికి రూ.6000కి, కండరాల క్షీణత కలిగిన వారికి రూ.15000కి పెంచుతానని సీఎం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. దాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ నాయకులు గుంజ రవి, ఎర్రం రవి, పందుల రమేష్ పాల్గొన్నారు. అలాగే వితంతువులు, వృద్ధులు కూడా తమ సమస్యలు వెల్లడి చేశారు. వారిలో ఓదమ్మ, రామిళ్ల రాజయ్య, ఇనుముల రాజయ్య, వడ్లకొండ పిరయ్య, ఉప్పాలి ఇనుముల పోచం, శాలిగంటి రాజేశం, కొరమ్మ, మల్లమ్మ, నిర్మల తదితరులు ఉన్నారు.

## వరి, పత్తి పంటల పరిశీలన

**సూర్య, వేములవాడ**



వేములవాడ గ్రామంలో వరి పత్తి పంటలను పరిశీలన చేశారు. వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు లేదా లంబిడా సైహాలోత్రిన్ 400 ఎమ్మెల్ ఎకరానికి పిచికారీ చేయాలి.అలాగే బాక్టీరియా తెగులు కోసం స్ట్రెప్టోమైసిన్ 400 గ్రాములు ఎకరానికి, మరియు పాముపుడ తెగులు కోసం హెక్సకనాజోలు 400 పిచికారీ చేయాలి అని సూచించారు.పత్తి నీరు నిలిస్తే మొదట తీసివేయాలని అదేవిధంగా దోమ నివారణకు అస్సిట్ 300 గ్రాములు గులాబీ రంగు పురుగు నివారణకు క్లోరోపిరిఫోస్ 400 ఎమ్మెల్ పిచికారీ చేయాలన్నారు.అదేవిధంగా డిజిటల్ పంట నమోదు ప్రక్రియ మొదలైంది. అందరు రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి తో నమోదు చేయించుకోవాలి అని సూచించారు. మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో రూ.80 వేల ఎల్ఓసీ మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన పెయ్యల దేవేందర్ కి రూ.80 వేల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. కలవచర్ల గ్రామానికి చెందిన పెయ్యల దేవేందర్ కి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన రూ.80 వేల ఎల్ఓసీ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఎల్ఓసీ ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసీ మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేయండి.

### - కలెక్టర్ ని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**సూర్య, జగిత్యాల**



నియోజకవర్గ పరిధిలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి త్వరిత గతిన పూర్తి చేయాలని చాలా ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కు సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ని కలిసి జగిత్యాల పట్టణంలో మిగిలిన డబల్ బెడ్ రూం ఇళ్ల ను లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేసి, నియోజకవర్గ పరిధిలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల సాకారం అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. జగిత్యాల నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల పై కలెక్టర్ తో చర్చించారు.

## ఉల్లాసంగా...ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో సోమవారం రాత్రి ఉల్లాసంగా...ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వ హించారు. భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

## పెన్షన్ల కోసం వికలాంగుల ధర్నా

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఫెన్షన్ ల కోసం వికలాంగులు రామగిరి తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేశారు. విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ పి.సుమన్ కి వినతి పత్రం అందచేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి వికలాంగులకు పెన్షన్ లు పెంచుతామని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీ ని నిలబెట్టుకోవడం లేదని తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి నూతన పెన్షన్ విధానం ను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గొన్నారు.

## అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో సత్తా చాటిన తిమ్మాపూర్ మండల క్రీడాకారులు

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ 17 సంవత్సరాలు విభాగంలో రేకుర్తిలో కదా ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో జరిగినటువంటి టోర్నమెంట్లో తిమ్మాపూర్ మండలం క్రీడాకారులు తమ సత్తా చాటి అందరిని అబ్బుర పరిచారు. జిల్లా మొదటి స్థానంలో గెలిచారు. విజయం సాధించిన క్రీడాకారుల్ని పలువురూ అభినందించారు. మండల సెక్రెటరీ పిడి బన్సీలాల్, మండల పీడీలు శ్రీనివాసరావు, శ్రీ లక్ష్మి ,దివ్య, శివరామకృష్ణ ,సందీప్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సిబ్బందికి సత్కారం

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ పార్వతి రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో ఇంజనీర్స్ డే సందర్భంగా ఆలయ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొని ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక

**సూర్య, వేములవాడ**



స్థాయి సైన్స్ సెమినార్ లో వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జె.వికాస్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాజారత్నం తెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ పోటీలను సోమవారం సిరిసిల్ల జెడ్పిహెచ్ఎస్ వెంకంపేటలో నిర్వహి ంచారు.'క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ అండ్ చాలెంజెస్' టాపిక్ పై ప్రభుత్వ పాఠశాల విద్యార్థి వికాస్ వివరణతో పాటుగా, క్వశ్చన్, ఆన్సర్ సెషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించారు

## జిల్లా స్థాయి సైన్స్ సెమినార్

**సూర్య, వేములవాడ**




అన్నియాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, ఎస్ ఓ లకు లకు స్టర్ట్ డైరెక్టర్ ఉత్తర్వులు అనుసరించిసెప్టెంబర్ 15 సోమవారం జిల్లా స్థాయి సెమినార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకంపేటలో 11 గంటలకు నిర్వహించబడుతుంది ప్రతి పాఠశాల నుండి 8 నుండి 10 చదివే ఒక విద్యార్థి మాత్రమే పాల్గొనాలి.సెమినార్ లో మాట్లాడే సమయం 6 నిముషాలు 2 నిముషాలు క్వశ్చన్స్ ఆన్సర్స్ సెషన్. జిల్లా నుండి ఇద్దరిని ఎంపిక చేసి రాష్ట్రానికి పంపబడును.మిగతా వివరాలకై పాముల దేవయ్య జిల్లా సైన్స్ అధికారి 9966102646 ను సంప్రదించాలి.

# అంబేద్కర్ - ఫూలే ఆశయ సాధనలో బహుజనులు ముందుకు సాగాలి..!

## - అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడు- రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

డా, బాబా సాహెబ్ అంబేద్కర్ - మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయ సాధనలో బహుజనులంతా ముందుకు సాగాలని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్, ఏఐవైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్యలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించి పూలదండలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ చిన్న మారుమూల పెంచికల్ పేట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కోసం ఇన్ని ఆంక్షలు...ఇన్ని ఇబ్బందులు...ఇక్కడ 144 సెక్షన్ పెట్టాలనే ఆలోచన రావచ్చునా.. అని



ప్రశ్నించారు. అందుకే డా.బాబా సాహెబ్ అంబ ేద్కర్ పుట్టింది మొదలు భారత దేశానికి ఇంత గొప్ప రాజ్యాంగాన్ని అందించినప్పటికీ కూడా ఈ అవమానాలు తప్పలేదన్నారు. ఇవేమి కొత్తకాదు.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఘనమీయంగా ఆవిష్కరించి తీరుతామని పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విగ్రహ కమిటీ సభ్యులకు, ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ ఇక్కడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ అభినందనలు తెలియజేశారు.

అంబేద్కర్ గొప్పతనం ఏమిటంటే...చాలా మంది అనుకుంటారు.. ఎస్సీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన నాయకుడని వారి కోసమే పాటు పడిన నాయకుడన్నారు. రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 21 నెల పాలనను పూర్తి చేసుకున్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏమిటి మీరు చేస్తున్నది ఏమిటి అని ప్రశ్నించారు. యూరియా కొత్త పై ప్రశ్నించిన.. ప్రజలకు ఇచ్చిన హామీలపై వివిధ వర్గాల వారు ప్రశ్నించిన పోలీసు నుంచి బెదిరింపులు తప్పని పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో నెలకొనడం దురదృష్టకరమన్నారు. ప్రశ్నించిన వారికి బెదిరింపులు కేసులు పెడితే కాకుండా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు సైతం ఆంక్షలు నిర్బంధాలు విధించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు వీధి దీపాలకు రెండు దీపాలే పరిమితం

## - నాలుగు లైట్లతో ఉండవలసిన సెంట్రల్ పోల్ లైటింగ్ కు రెండు లైట్లే దర్శనమిస్తున్నాయి

## - మిగతా రెండు లైట్లు ఏమయ్యాయి అనేది ముత్తారం గ్రామంలో చర్చనీయంగా మారింది

**సూర్య, ముత్తారం**



నాలుగు దీపాలకు రెండు దీపాలే పరిమితం. ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో 9వ వార్డ్ లోని ఎస్సి కాలనీకి పోయే ప్రధాన చౌరస్తా వద్ద ఉన్న సెంట్రల్ లైటింగ్ కు రెండు లైట్లు వెలగడంతో ప్రజలు అసౌకర్యానికి లోనవుతున్నారు. మొత్తం నాలుగు లైట్లు ఏర్పాటు చేసినప్పటికీ వాటిలో కేవలం రెండు లైట్లు మాత్రమే ఉన్నాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రతీరోజూ సాయంత్రం, రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో చీకటి రాజ్యమేలుతోంది. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇదే ప్రాంతంలో పిల్లలు, మహిళలు తరచూ కదలికలతో ఉండే కారణంగా పూర్తి వెలుతురు అవసరం అని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. రెండు లైట్లు ఉన్నాయి, మిగతా రెండు లైట్లు ఏమయ్యాయి ఎవరు తీసుకెళ్లారు అనేది గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి మిగతా రెండు లైట్లు తక్షణమే ఏర్పాటు చేయాలని లేకపోతే ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉంటుందని అక్కడి స్థానికులు హెచ్చరిస్తున్నారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారుల స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.



# మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గంలో మనం నడవాలి

## - ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జిఎం కార్యాలయం నందు సోమవారం 'ఇంజనీర్స్ డే' నిర్వహించడం జరిగింది. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై సర్ మోక్షగుండం విశ్వే శ్వరయ్య చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు.వారి నిరాడంబరత, భారత జాతి అభివృద్ధికి చూపిన అంకిత భావం వలన వారికి భారతరత్న బిరుదు లభించింది.మన రాష్ట్రంలో మూసి నది వరదల నివారణ ఆయన పనితనమే.ఆటోమాటిక్ వరద గేట్ల వ్యవస్థ తో పాటు అనేక సివిల్ ఇంజనీర్ పనులే గాక ఆర్థిక పరమైన ఉత్తమ సలహాలను జాతి అభివృద్ధికి అందించారు. విశ్వేశ్వరయ్య, గ్రామాలలో అనేక ఆవిష్కరణలు జరుగుతున్నాయి, వారంతా ఇంజనీర్లే, మనం కూడా జాతి అభివృద్ధి కి మన వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, అధికారులు రాజేంద్ర కుమార్, చంద్ర శేఖర్, రాజారెడ్డి, ఉదయ భాస్కర్, రాజేశ్వరి, లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు లాభాల వాటా 35 శాతం వెంటనే చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే కార్మికులకు లాభాల వాటా 35 శాతం వెంటనే చెల్లించాలని, సొంతింటి కలను నెరవేర్చాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐ టియు)ఆధ్వర్యంలో ఆర్జీ-3 జిఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. అనంతరం ఎస్వోటు జిఎం ఏ.రామ్మోహన్ కి వినతి పత్రం అందచేశారు. సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం వాటా వెంటనే చెల్లించాలని, ఆర్థిక సంవత్సరం పూర్తయి ఆరు నెలలైనా లాభాలు ప్రకటించలేదని, కార్మికుల చిరకాల కోరిక అయిన సొంతింటి పథకం వెంటనే అమలు చేయాలని, మారుపేర్ల సవరణ చేయాలని, వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని, విజిలెన్స్ సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావలసిన 42 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని, అధికారులకు చెల్లిస్తున్నట్లు కార్మికులకు ప్రిక్స్ పై ఐటీ రియంబర్స్ చేయాలని, మెడికల్ బోర్డు ప్రతి నెల నిర్వహించాలని, క్లరికల్ టెస్ట్ వెంటనే నిర్వహించాలని, మహిళా కార్మికుల పిల్లల సంరక్షణ కోసం క్రెచ్ ఏర్పాటు చేసి ఆయా లను ఏర్పాటు చేయాలని, తదితర 25 అంశాలపై వినతి పత్రం అందచేశారు. ఈ క్రమంలో ఆర్జీ-3 అధ్యక్ష, కార్యదర్శులు వి.విజయ్ కుమార్ రెడ్డి, దొమ్మటి కొమురయ్య, నాయకులు ఈ.కుమార్, ఏ.వెంకటేశ్వర్లు, ఎండి.అహ్మద్ పాషా, ఏ.ప్రభాకర్ ,కె.సత్తయ్య, డి.రవికుమార్, సిహెచ్.అరవింద్, పి.రాజేశం, బి.రాజు, రాజయ్య పాల్గొన్నారు.

# సేవా పక్షం కార్యక్రమాలు విజయవంతం చేయండి

## - మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్

**సూర్య, చొప్పదండి**



సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే సేవ పక్షం కార్యక్ర మాలను విజయవంతం చేయా లని మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. సోమవారం బీజేపీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో సేవా పక్షం మండల కార్యశాల చొప్పదండి లో నిర్వహించా రు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి ఊరిలో జాతీయ జెండా ఎగరవేయాలని తెలిపారు. అలాగే నరేంద్ర మోడీ బర్త్ డే సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని , పండ్లు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, సెప్టెంబర్ 18న ఎంపీటీసీ పరిధిలో స్వచ్ఛభారత్ పేరుమీద కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సెప్టెంబర్ 25న పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త అమ్మ పేరు మీద మొక్క నాటాలని, అక్టోబర్ 2న మహాత్మ గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా నివాళులర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ నెంబర్ గొల్ల గట్టయ్య తాజా మాజీ ఎంపిటిసి తోట కోటేష్, సేవ పక్షం మండల కన్వీనర్ తాటికొండ కుమార్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్యపాల్గొన్నారు.

# బిజెపి నాయకుడి పార్థివ దేహానికి నివాళులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన అబ్దుల్ అఖిల్ ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం బిజెపి కార్యకర్తలు, పలువురు నాయకులు పార్టీలకతీతంగా అబ్దుల్ అఖిల్ మృత దేహానికి పూలమాలవేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, పైడి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హోమ్ గార్డ్ మృతి: అడిషనల్ ఎస్ పి నివాళులు

**సూర్య, చొప్పదండి**



ఆర్థిక ఇబ్బందులు తాల లేక పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడ్డ హోంగార్డ్ ముద్దసాని కనుకయ్య మృత దేహాన్ని కరీంనగర్ అడిషనల్ ఎస్ పి భీంరావు,హోంగార్డ్ ఆర్ ఐ సోమవారం సందర్శించి నివాళులు అర్పించారు. చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన కనుకయ్య కరీంనగర్ కమిషనరేట్లో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తున్నాడు.కాగా కనుకయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా అడిషనల్ ఎస్ పి హామీ ఇచ్చినట్లు మృతుడి బంధువులు తెలిపారు.

# విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

## - ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి

**సూర్య, పెగడపల్లి**

ప్రజాస్వామ్యంలో ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండే ఓటు హక్కు ఓటు ప్రాధాన్యత పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం,ఓటు ప్రాధాన్యత పై విద్యార్థులు తెలుసుకోవాలని లక్ష్యంతో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాల హెడ్ గర్ల్ గా మండల కేంద్రానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపుకు చెందిన మాసూరి మృణాలిత,హెడ్ బాయి గా పి.సాగర్ ఇంటర్ మొదటి సంవత్సరం సిఈసి గ్రూప్ చెందిన వీరు ఎన్నికల్లో గెలుపొందారు. సోమవారం పాఠశాల ఆవ రణలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన హెడ్ గర్ల్ గా మృణాలిత, హెడ్ బాయి గా సాగర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు వినియోగం ఓటు ప్రాధాన్యత తెలపాలన్న లక్ష్యంతోనే విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తు కాలంలో విద్యార్థులు నాయకత్వ లక్షణాలు స్ఫూర్తిని పెంచే విధంగా పాలన విధానాన్ని అర్థం చేసుకోవడానికి మాక్ పోలింగ్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన హెడ్ గర్ల్,హెడ్ బాయ్స్ మృణాలిత,సాగర్ ప్రమాణ స్వీకార%ి% సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని మీ ఓటు హక్కుతో గెలిపించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు తెలిపిన విధంగా క్రమశిక్షణ తదితర వాటిని పాటించి పాఠశాలకు మంచి పేరు తెస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సేవ సమితి అధ్యక్షులుగా చిన్న లింబాద్రి గౌడ్

**సూర్య, రాయికల్**





రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గ్రామ సేవా సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... అధ్యక్షులుగా అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, ఉపాధ్యక్షులుగా ఒరగంటి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సామల్ల రాజకుమార్, సంయుక్త కార్యదర్శిగా సిరికొండ రాజు, కోశాధికారిగా కొక్కు శ్రీనివాస్,లను ఎన్నుకున్నారు. సలహాదారులుగా రొట్టె శ్రీనివాస్, పిప్పరి గంగాధర్, చందనగిరి నరేందర్, నేతుల గంగరాజము, శ్రీపాద లక్ష్మీనారాయణ, మెదపట్ల లక్ష్మీరాజం, బిట్ల రాజం, కార్యవర్గ సభ్యులు, గ్రామ నాయకులు సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

## - మాజీ ఎమ్మెల్యే : రసమయి బాలకిషన్

**సూర్య - మానకొండూర్ :**



వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు మహిళలు,క్యూ లైన్లో నిలబడ్డ చరిత్ర తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలలో ఎప్పుడు లేదని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ యూరియా కోసం రాష్ట్రంలో రైతులు,మహిళలు అవస్థలు పడుతుంటే ప్రభుత్వానికి సోయి లేదన్నారు. రైతుల మీద అవగాహన వ్యవసాయం పై ముందుచూపు లేకపోవడం ఈ పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. యూరియా బస్తాల కోసం పోలీస్ స్టేషన్లో టోకెన్లు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు.మానకొండూర్ నియోజకవర్గంలో యూరియా కొరాత చాలా విపరీతంగా ఉందని, చెప్పులు, చెట్ల కొమ్మలు, వట్ట ముక్కలను క్యూ లైన్లో పెడుతున్నారని అన్నారు. గ్రామాల్లోకి ఎంత యూరియా వేలుతుంది ఇంకా ఎంత కావాలి అని ఏ రోజైన స్థానిక ఎమ్మెల్యే అధికారులతో రివ్యూ మీటింగ్ పెట్టారా అని ప్రశ్నించారు.యూరియా రాత్రికి రాత్రి వందల బస్తాలు బయటకు ఎలా వెళ్తుందని, బ్లాక్ లో యూరియాను అమ్ముకుంటున్నారని రసమయి ఆరోపించారు. ఎమ్మెల్యే సత్యనారాయణ పచ్చునూర్ గ్రామంలో 16 ఎకరాలు నాటు వేశారని, దానికి యూరియా మీకు ఎలా వస్తుందని ప్రశ్నించారు. కమిషన్ల మీద ఉన్న సోయి రైతుల మీద లేదని తిమ్మాపూర్ మండలంలోని కొత్తపెల్లి గ్రామంలోని ఇసుక క్వారీలో 30 కోట్ల కమిషన్ అడిగారని ,షాడో ఎమ్మెల్యే పొద్దున నుండి సాయంత్రం వరకు అక్కడనే ఉంటున్నారని ఆయనకు ఏం పని అని ప్రశ్నించారు, ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి,శాతరాజు యాదగిరి, పిట్టల మధు,బొడ శేఖర్, అనిల్,రాయికంటి కిరణ్,బొట్టు రాకేష్,ఇస్కుల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురువులకు ఘన సన్మానం.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం విద్యావనరుల కేంద్రం గా జరిగిన సన్మాన కార్యక్రమంలో ప్రపంచానికి దక్కాలి గురువులే నని అలాంటి వృత్తిలో ఉన్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేస్తూ, సమాజం లో అన్ని వ్యవస్థల్లో కన్నా విద్యావ్యవస్థ గొప్పదని అది అన్ని వ్యవస్థల్లో విధులు నిర్వహించే ఉద్యోగు లుగా తీర్చిదిద్దడం కేవలం విద్యావ్యవస్థ యొక్క గొప్పతనమేనని పలువురు ఉపాధ్యాయులు గురువృత్తి ని కొనియాడారు.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఓదెల ఎమ్మార్వో ధీరజ్ , ఎంపీడీవో తిరుపతి వారి గురువులను గుర్తు చేస్తూ తన జీవిత లక్ష్య సాధనలో దారి చూపిన సైన్స్ టీచర్ను గుర్తు చేశారు. విద్యాభ్యాసం సమయం లో ఉపాధ్యాయులు వారిని ఎలా గైడ్ చేసారో తెలియపరిచారు.ఎం ఈ ఓ రమేష్ మాట్లాడుతూ ఓదెల మండలం లో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యుడు ఉత్తములే అని వారి వారి పాఠశాల పరిధిలో ఉత్తమ సేవలు అందించి ఓదెల మండల విద్యార్థి లోకాన్ని ఉన్నత విలువలు గల పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. మండలం లో మొత్తం 29 మంది ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యా యులకు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు,శాలువాలు , మోమెం టోలతో సత్కారం చేశారు.ఓదెల మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యా య అవార్డు అందుకున్న రజ్జాక్ మియా ని శాలువాతో సత్కరించారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వడం గత 10 ఏళ్లలో ఇదే మొదటి సారి అని ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయుల్లో కూడా శ్రమ కు తగ్గ గౌరవం అందడం సంతోషించ దగ్గ విషయం అని పోత్కపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సాంబయ్య ఆనందం వ్యక్తం చేశారు కార్య కమం లో ఓదెల ఎమ్మార్వో ధీరజ్ , ఎంపీడీవో తిరుపతి , కే జి బి ఓ ఎస్ ఓ జ్యోతి ,ఓదెల కాంప్లెక్స్ హెచ్ఎం పద్మ ,పోత్క పల్లి కాంప్లెక్స్ హెచ్ఎం సాంబయ్య ,కొలనూర్ పాఠశాల హెచ్ఎం ఏసుదాసు, గుంపుల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ %+%. శ్రీనివాస్ ,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు , సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

## ఓదెల మండలంలోని రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలి.

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని కోలనూర్ ,పోత్క పల్లి రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని స్టేషన్ లలో పలు రైళ్లను ఆపాలని మూడు రైల్వే స్టేషన్లో హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని ,ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధి ,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక మృతి పార్టీకి తీరని లోటు

**సూర్య హుజురాబాద్**



క్రియాశీల కార్యకర్త కెక్కెర్ల రేణుక అకాల మృతి పార్టీకి తీరని లోటని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో 28వ బూత్ అధ్యక్షురాలు కెక్కెర్ల రేణుక అకాల మృతి చెందగా ఆమె భౌతిక కాయ%శీ% వద్ద ఆయన సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేసే రేణుక మృతి చెందడం ఆమె కుటుంబానికి కాకుండా పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, నల్ల సుమన్, నరాల రాజశేఖర్, అంకటి వాసు, తిప్పబత్తిని రాజు, వద్దూల చంద్రిక, బొరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్, మునిగంటి నాగరాజు, గంట సంపత్, గుర్రం సంతోష్, యాట రాజేష్ ఖన్నా, అపర్ణ, నగేష్ పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే సత్యం

### - 26 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం.

**సూర్య రామడుగు**

ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అదృష్టమని చొప్పదండిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సోమవారం రామడుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. మండలంలోని 26 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణం అన్నారు. విద్యార్థులను ఉన్నత ంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రంగనాథ శర్మ ఎస్ఐ రాజు ఆదర్శ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు పద్మజ దత్తాత్రేయ ఐల్లయ్య భగవంతయ్య,ఎంపీడీవో రాజేశ్వరి మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణ రెడ్డి తాజా మాజీ ఎంపీపీ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ కోల రమేష్ అంజని ప్రసాద్ పంజాల శ్రీనివాస్ గౌడ్ కర్ర శీను. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు స్వామి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురామ్ గౌడ్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ సుధీర్ ఆంజనేయులు, బాపూ రాజు, లక్ష్మణ్, శేఖర్ రవి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారులి

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శంకుస్థాపన

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



యైటింక్లయిన్ కాలనీ పరిధిలోని హనుమాన్ నగర్, అల్లూరు, రాజీవ్ నగర్, సంతోష్ నగర్, ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం రోజున ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ శంకుస్థాపన చేశారు. రూ.197.65 లక్షల వ్యయంతో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధుల ద్వారా చేపడుతున్న ఈ పనులు పూర్తయిన తర్వాత స్థానిక ప్రజలకు శుభ్రమైన పర్యావరణం, ఆరోగ్య పరిరక్షణ కలుగుతుందని, మురికినీటి సమస్యలు శాశ్వతంగా తొలగిపో తాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ లకు మేలు చేసే ప్రతి అభివృద్ధి పనికి నేను కట్టుబడి ఉన్నాను. నగర శు భ్రత, ప్రజల ఆరోగ్యానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అత్యంత ముఖ్య మైనది. రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమ దిశగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జల్ల అరుణ, మున్సిపల్ అధికారులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్ సభా అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, ఫోర్ లీడర్ మహంకాళి స్వామి, మాజీ కార్పొరేటర్ బాదావత్ శంకర్ నాయక్, సాగంటి శంకర్, జక్కుల దామోదర్, సాట్ల సదానందం, మార్కరాజు, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, ఆకుల రాజిరెడ్డి, అనుము రాములు, సాగర్, మోతుకు అవినాష్, కొమ్ము ఓదెలు, మారం కుమారు, పూజారి రాకేష్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు.

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల లో ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ భారతదేశపు మొట్ట మొదటి ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పండితుడు, రాజనీతిజ్ఞుడు.ఇతడు మైసూరు సంస్థానానికి 1912 నుండి 1918 దివానుగా పనిచేశాడు. 1955లో ఆయనకు భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, అప్సర్, షారూ,రజిత ,సంజన, ఇందుజ, మంజుల, శ్రీజ, సౌజన్య,నిహారిక, కవిత , స్రవంతి, సాయి హర్ష,మమత,అనూష తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు పెంచాలి అంటూ ధర్నా

**సూర్య - మానకొండూర్**



వికలాంగుల పెన్షన్ రూ. 6,000/- పెంచాలంటూ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ.4000/- పూర్తి కందరాల క్షీణత కలిగిన వారికి రూ.15000/- ఇస్తానని కాంగ్రెస్ ఎన్నికల హామీలలో చెప్పినట్టుగా పెంచాలంటూ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల వికలాంగులతో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ధర్నా చేపట్టి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలంటూ నయాబ్ తహశీల్దార్ సమ్మయ్య కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కపల్లి పోల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్ పెంచుతామని చెప్పి విస్మరించి దన్నారు.వికలాంగుల పెన్షన్ ఆరువేలు,పూర్తి కందరాల క్షీణత కలవారికి తక్షణమే 15వేలు ఇవ్వాలని, నూతనంగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు కనకం కొమురయ్య, సిరిగిరి ఐలయ్య, కసిరెడ్డి జగ్గారెడ్డి, తప్పట్ల సంపత్, కనకం ఎల్లయ్య, నూనె చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా రాములు నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోల్ల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాదులోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉంటున్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోల్ల రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తి లు కలిసి తమ సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా ఉండాలని అభ్యర్థించారు. దీనికి సానుకూలంగా స్పందించిన రాములు నాయక్ తన సమ్మతిని తెలియజేసినట్లు నాయకులు తెలిపారు. ఇదే సందర్భంగా రాములు నాయక్ దృష్టికి సింగరేణిలో ఉన్న అనేక గిరిజన ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లగా వాటిని అతి త్వరలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి, సింగరేణి సిఎండి నేనావత్ బలరాం నాయక్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా రాబోయే కాలంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం బలోపేతానికి తన వంతు కృషి తప్పకుండా చేస్తానని సింగరేణి అన్ని ఏరియాలను సందర్శించి గిరిజన ఉద్యోగులకు అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాములు నాయక్ ని అసోసియేషన్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇకపై తమ సంఘం యొక్క గౌరవాధ్యక్షుడిగా రాములు నాయక్ వ్యవహరిస్తారని, ఈ విషయాన్ని సింగరేణి యాజమాన్యం తో పాటు అధికారులు, ఉద్యోగులు అందరూ పరిగణనలోకి తీసుకోవాలని సంఘం అధ్యక్షుడు గోల్ల రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొర్రా రాంబాబు, భూపాలపల్లి ఏరియా లైసన్ ఆఫీసర్ కల్తీ రమేష్, అసోసియేషన్ సభ్యులు మోదిన్ నాయక్ , ధరావత్ రమేష్,ఇస్లావత్ గౌతమ్, సురేష్ గారు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షనన్లపై తాడోపేడు తేల్చుకుంటాం

## - జగిత్యాలలో తాహాసిల్దార్ కార్యాలయం ముట్టడి

**సూర్య జగిత్యాల టౌన్**

ఆసరా పెన్షన్లు పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మౌనం విడి పెన్షన్ వెంటనే పెంచాలని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాహాసిల్దార్ కార్యాలయం ముట్టడిలో భాగంగా జగిత్యాల తాహాసిల్దార్ కార్యాలయాన్ని ఆసరా పెన్షన్ దారులతో కలిసి ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయ




కులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6వేలు చేయుత పెన్షన్ దారులకు 4వేలు పెంచుతామని హామీ ఇచ్చిఅమలు చేయడం మరిచారన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని కోరారు. పెన్షన్లు పెంచకపోతే రానున్న స్థానిక ఎలక్షన్లో పెన్షన్ దారుల అందర్నీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీని ఓడ కొడతామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు పెన్షన్ దారులతో కలిసి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం, ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్, వీహెచ్పీఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, దివ్యాంగులు రాజేష్, మణికంఠ, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ ఏర్పాటు

## - జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి
## - ఇందిరా భవన్‌లో ఘనంగా మహిళా కాంగ్రెస్ 41 ఆవిర్భావ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**

మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ ఏర్పాటు జరిగిందని, మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ మహిళా కాంగ్రెస్ ఆవిర్భవించి 41 ఏళ్ళు పూర్తయినా సందర్భంగా మహిళా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 1940 నుంచే మహిళా కాంగ్రెస్ ఆవిర్భావంకు అడుగులు పడ్డాయాని, 1952లో కాంగ్రెస్ పార్టీకి మహిళా విభాగం ఏర్పాటు చేయబడినప్పటికి 1983 సంవత్సరంలో ముంబయిలో జరిగిన ఏఐసిసి సమావేశంలో స్వతంత్ర సంస్థగా ఏర్పాటవగా, 1984లో బెంగుళూరులో జరిగిన జాతీయ సమావేశంలో మహిళా కాంగ్రెస్ ఒక ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి ఢిల్లీ నుండి



మండల, పట్టణ స్థాయికి కాంగ్రెస్ విస్తరణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్ తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 40 ఏళ్ల క్రితం మహిళ కాంగ్రెస్ ను ప్రారంభించారని తెలిపారు. మహిళ సాధికారత, మహిళ చైతన్యం, ఆర్థిక ప్రోత్సాహకాలు, రాజకీయాలలో ఉన్నత పదవులు మహిళలకు ఇచ్చి గౌరవించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో 33% మహిళలకు సమర్థవంతంగా వినియోగించడంతో పాటుగా, కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను మహిళలకు, నిరుపేద వర్గాల వరకు అవగాహనా కల్పించాలని పిలుపునిచ్చారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు మహిళల ఆరోగ్యం, గౌరవం కాపాడడం పై కూడా మహిళా కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుందని, ఇందులో భాగంగా ప్రియదర్శిని ఉడాన్ యోజన ద్వారా పేద మహిళలకు శానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి చేసి, శుభ్రత అలవాట్లను ప్రోత్సాహించడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణంతక వ్యాధుల నివారనే లక్ష్యంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లాల సరిత, మేడిపల్లి మండల అధ్యక్షురాలు మ్యాదరి లక్ష్మి, లత, రూప, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి ఏడు వేల రూపాయల జరిమాన

## - నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరు - జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

పాత గొడవల నేపథ్యంలో పథకం ప్రకారం వ్యక్తిని దారుణంగా హత్య చేసిన నిందితులు, భార్యాభర్తలైన లక్ష్మీనారాయణ, విజయలకు జీవిత ఖైదు త పాటు ఏడు వేల రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల ఫస్ట్ అడిషనల్ అండ్ సెషన్స్ జడ్జ్ ఎస్.నారాయణ తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎండపల్లి గ్రామానికి చెందిన అంకం మల్లేశం ,రాజేశం లు మామ అల్లుడు. అదే గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణకు మధ్య ఉన్న పాత గొడవలు ఉండేవి. రాజేశం అతని అత్తమ్మ అయిన సరస్వతిని లక్ష్మీనారాయణ కొట్టగా లక్ష్మీనారాయణ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క కేసును మనసులో పెట్టుకొని అంక మల్లేశం వల్లే ఈ యొక్క కేసు నమోదు కావడం జరిగిందని తరచూ రాజేశంను అతని మామ అయన మల్లేశం తిట్టసాగారు. 2016 సెప్టెంబర్ 20న మల్లేశం ను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో



లక్ష్మీనారాయణ అతని భార్య విజయ కారపొడి తీసుకొచ్చి మల్లేశం కళ్ళలో చల్లగా నారాయణ గొడ్డలితో మల్లేశం తలపై కొట్టగా మల్లేశం కు తీవ్ర గాయాల కావడం జరిగింది. ఈ యొక్క గొడవను ఆపడానికి వెళ్లిన రాజేశం పైన కూడా నారాయణ దాడి చేయడం జరిగింది. తీవ్ర గాయాలైన మల్లేషంను ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో చనిపోవడం జరిగింది.మృతుడి కూతురు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వెంకటేశ్వర రావు నిందితుని పై కేసు నమోదు చేయగా ఇన్స్పెక్టర్ ఎడ్ల మహేష్ ఇన్వెస్టిగేషన్ చేసి చార్జీషీట్ దాఖలు చేసి నిందితులైన నారాయణ, విజయలను కోర్టులో హాజర పరిచారు. సాక్షులను విచారించిన ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి నారాయణ నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి ఏడువేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లేశం, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్.ఐ వెంకటేశ్వర రావు, సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుల్ రాజు, కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన 12 మంది ఉపాధ్యాయులను మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాలయంలో మండల విద్యాధికారి సంటి గంగారాం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక కావడం హర్షనీయ మన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ రాజేందర్, తహసీల్దార్ మారుతీ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. విధార్థుల ఉన్నతికి మరింత కృషి చేయాలన్నారు.ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన



వారిలోయాస్పల్ మల్లరెడ్డిపేట, రమేష్ లింగన్నపేట, రాజు ముచర్ల, వెంకట రామారావు కొత్తపల్లి, సతీష్ నాగంపేట్, జ్యోతి గోరంటల, రాజు దమ్మన్నపేట, రామారావు సముద్రాలింగాపూర్, భవాని ముస్తఫానగర్, రమ గంభీరావుపేట, అంబేద్కర్ గంభీరావుపేట, శ్రీనివాస్ నర్మాల ఉన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ, బాలయల్లయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపుపై ఎమ్మార్పీఎస్ నాయకులు తహశీల్దర్‌కు వినతి పత్రం

**సూర్య ఎండపల్లి 1**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని చేయూత పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపు పై స్పష్టమైన ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో వీ హెచ్ పి ఎస్ దివ్యాంగుల సంఘాల నేతల సమక్షంలో ఎండపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు,అనంతరం వారు మాట్లాడుతూ,తెలంగాణలో చేయూత ద్వారా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులను ప్రభుత్వం మోసం చేసిందని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షన్లు పెంచుతామని,తీరా ఇప్పుడు ఆ హామీని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని పాత పెన్షన్లు పెంచడం లేదని ఆరోపించారు, ఇప్పటికైనా పెన్షన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేయాలని, పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, విహెచ్పిఎస్ వెల్గటూర్ మండల అధ్యక్షులు కోసిగంటి విజయ్ మండల ఇన్చార్జ్ నైనాల కొమురయ్య ఎండపల్లి విహెచ్పిఎస్ ఉపాధ్యాయులు వరదవెల్లి సత్తయ్య కొండాపూర్ విహెచ్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాడి రాయమల్లు ఎమ్మార్పీఎస్ కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సుంకే తిరుపతి ఎమ్మార్పీఎస్ నాయకులు సాగర్,నవీన్,అలాగే ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ గుప్తా ,మహిళలు పాల్గొన్నారు.

# రేపాక గ్రామంలో సూచిక నూతన బోర్డు ఏర్పాటు

## - మరిన్నీ ఏర్పాటు చేస్తా - మాజీ ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం

**సూర్య ఇల్లంతకుంట**

మండలంలోని రేపాక గ్రామం నుండీ వివిధ గ్రామాల కిష్టాపూర్, గుండారం, బెజ్జంకి, సిద్దిపేట, అనంతగిరి,




ఇల్లంతకుంట గ్రామా లకు వెళ్లేందుకు అనేక ప్రయాణికులకు కొత్తగా వచ్చే వాహన దారులకు ఏటు నుండీ వెళ్లాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుంది. గ్రామ శివారులో అటుగా వెళ్లే గ్రామాల పేర్లు వ్రాసిన సూచిక బోర్డు ను మాజీ ఎంపీటిసి కథ సుమలత మల్లేశం స్వంత ఖర్చుతో నాటించారు.మాజీ ఎంపిటిసి దృష్టికి రాగానే రేపాక రామాలయం (హైదరాబాద్ వెళ్లే బస్టాప్) వద్ద నూతన బోర్డు స్వతగా ఏర్పాటు బోర్డును ఏర్పాటు చేశారు.బోర్డ్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్,ఎట్ల ఐలయ్య, కూన మారుతి,సందవేని బాలయ్య, పండుగ లచ్చయ్య, నర్ర నవీన్ కూన సంతు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనగా, ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో మూడు చోట్ల అనగా మూడు బోర్డు లు రేపాక బాస్టాండ్, అంబేద్కర్ భవన్ వద్ద త్వరలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని ఎంపీడీవో జయశీల

**సూర్య బోయినపల్లి**

మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జయశీల ముఖ్య



అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతో ఉందని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరమైందని అన్నారు. మునుముందు విద్యార్థులకు వారి సేవలను అందించి విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీడీవో జయశీల, ఎంఈఓ శ్రవణ్ కుమార్ తో పాటు పలువురు వివిధ స్థాయిలలో విశిష్ట సేవలు అందించిన 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మేమేంటో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూమయ్య, శ్రీనివాస్, ఉషారాణి, రిటైర్డ్ మాజీ ఏంఈవో రామరాజు,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గసికంటి శ్రీనివాస్, రాములు, ఆనందరావు, జగన్మోహన్, మల్లేశం, ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

### యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# వాలంటీర్ల నియామకం

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వివిధ రకాల అనారోగ్యంతో వచ్చే బాధితులకు సేవలందించేందుకు పెద్దపల్లి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నలుగురు వాలంటీర్లను నియమించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్, కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం వచ్చే బాధితుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ నియంత్రణతో పాటు వివిధ రకాల సేవలందించేందుకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, జిల్లా యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్, ట్రస్ట్ కోశాధికారి మేకల మల్లేశం యాదవ్, ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ సహకారంతో నలుగురు వాలంటీర్లను నియమించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అనుమతి కోరగా వెంటనే స్పందించి సోమవారం జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ట్రస్టు ద్వారా సేవలందించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, సూపరిండెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాలంటీర్లు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 ఒంటిగంట వరకు సేవలందించనున్నట్లు తెలిపారు. అలాగే త్వరలోనే రోగులకు టోకెన్ పద్ధతిలో 50 మందికి సరిపడు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే బాధితులకు సేవలందించేందుకు ముందుకు వచ్చిన యాదవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత నెలలో 210, ఈ నెలలో ఇప్పటికి 129 డెలివరీలు చేశామని తెలిపారు. త్వరలో సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, యంత్రాలను అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ట్రస్ట్ ద్వారా సేవలందించడంతో హాస్పిటల్‌కు వచ్చే బాధితులకు అన్ని రకాల సేవలు చేయడానికి వైద్య బృందం 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ విజయ్ కుమార్, మేకల మల్లేశం యాదవ్, సందనవేణి రాజేందర్ యాదవ్, శిలారపు పర్వతాలు యాదవ్, కావేటి రాజగోపాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గనులలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకం

**- జీఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గనులలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర చాలా కీలకమని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని వివిధ గనులలో విధులు నిర్వహిస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్లకు పన్నెండు రోజుల పాటు 30 మందికి స్థానిక ఎం.వి.టీ.సి. నందు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనిలో ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల పాత్ర కీలకమని, కావున వారి బాధ్యతలను తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. గనిలో వివిధ పని ప్రదేశాలను నిర్ణీత సమయాలలో తనిఖీ చేసి ప్రమాద అవకాశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అంతేకాకుండా సహచర ఉద్యోగులకు భద్రత పట్ల సరైన అవగాహన కల్పిస్తూ, భద్రత తో కూడిన విధులు నిర్వహించేలా వారిని ప్రోత్సహించాలన్నారు. సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, ప్రమాదాలు జరుగకుండా సూపర్ వైజర్లు కృషి చేయాలని కోరారు. ఈ శిక్షణ తరగతులలో భాగంగా మైన్స్ చట్టాలను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలు, గనులలో భద్రతా పరికరాల వినియోగం, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుజీత్, ఎస్.ఇ.శ్రీనివాస్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పి.ఆర్.పి. కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం

**- హర్షం వెల్లబుచ్చిన అధికారుల సంఘం నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి అధికారులకు సంబంధించిన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పి.ఆర్.పి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. పెండింగ్‌లో ఉన్న పి.ఆర్.పి. నిధుల కోసం గత రెండు నెలలుగా సిఎంఓఏ యూనియన్ ఆధ్వర్యంలో అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తో మాట్లాడి ఫైల్ పై సంతకాలు చేయించారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ (పా )గౌతమ్ పోట్రు, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ కి, డైరెక్టర్(పి&పి) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం .తిరుమల రావు, సహకరించిన జనరల్ మేనేజర్ లందరికీ, కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్‌కు మద్దతుగా నిలిచి పి. ఆర్. పి సాధించడంలో వెంట నిలిచిన ప్రతి ఒక్క అధికారికి పేరుపేరున కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎస్.సి.సి.ఎల్ బ్రాంచ్ తరపున అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, పెద్ది నరసింహులు, పొనుగోటి శ్రీనివాస్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర

**- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర ఆగలేదని,దీంతో మాలలకు అన్యాయం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు మద్దెల నర్సయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాలకుల గెలుపు కోసం పాటు పడితే ఏప్రిల్ 18 న ముఖ్యమంత్రి జీఓ ఇచ్చి అన్యాయం చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మాలలు వ్యతిరేకం కాదని, సామాజిక న్యాయం జరగటం లేదని విమర్శించారు. రోస్టర్ విధానం వల్ల శాతవాహన యూనివర్సిటీలో 33 గెస్ట్ లెక్చరర్ పోస్టులు భర్తీలో ఒక్కరికి కూడా పోస్ట్ రాలేదని గుర్తు చేశారు. రోస్టర్ విధానంతో పిల్లల భవిష్యత్తు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల 22 స్థానంలో మాలలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం రోస్టర్ విధానంపై చర్చించి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. మన హక్కుల కోసం ప్రజలకు వివరించి పోరాటంలో భాగస్వాములు చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. నవంబర్ 26 ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, ఉపాధ్యక్షులు ఆశాది పురుషోత్తం, నాయకులు ఎలుక దేవయ్య, జైభీమ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కట్టెకోల మధు, మాదాసి చందు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యం

**- జీఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియా స్థాయి లో నిర్వహించిన వివిధ క్రీడల్లో విజేతలు గా నిలిచి రీజియన్ స్థాయి క్రీడల్లో పాల్గొనున్న వివిధ గనులు, విభాగాలకు చెందిన క్రీడాకారులకు సోమవారం జీ.ఎం. కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడా దుస్తులను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడాకారులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, కోల్ ఇండియా స్థాయిలో రాణించి సంస్థ పేరును ఉన్నత స్థాయిలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్టేటు జీఎం ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫైనాన్స్ డిజిఎం సి.జె.సురేశ, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జవ్వాజి అంజయ్యలతో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్లు, కిరాణా సామాను పంపిణీ

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ప్రవక్త మహ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) జన్మదినోత్సవ కార్యక్రమాలలో భాగంగా జమాత్-ఎ-ఇస్లామీ హింద్ పెద్దపల్లి యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్లు, కిరాణా సామాను పంపిణీ చేశారు. జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు ఎంఎ మోహిద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవక్త మహ్మద్ (స.అ) అందరికీ - మానవ జీవితం కోసం సంపూర్ణ ఆదర్శం అనే పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, పేదల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జమాత్ ప్రకటించింది. ఇవన్నీ ఒక నెలపాటు జరగబోయే ప్రవక్త జన్మదినోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఉంటయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ మతీనుద్దిన్, అరీఫుద్దిన్, సయ్యద్ ఇమ్రాన్ సూఫీ,రహీమ్ అజీజ్, రౌఫ్ అజీజ్, వాహెద్, షేక్ అహ్మద్, జమీరుద్దిన్, మహ్మూద్ హుస్సైన్, మహ్మద్ జమీర్, సయ్యద్ ముజాఫరుద్దిన్, నౌషీద్ అలీ, సయ్యద్ హషీర్, ముసాబ్ అబ్రార్, జిబ్రాన్ మొహియుద్దిన్, సయ్యద్ ముజాయిఫుద్దిన్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని రకాల పెన్షన్లు పెంచండి

**సూర్య, ఎలిగేడు**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన వికలాంగుల పెన్షన్లు రూ 4 వేల నుండి 6 వేలు వృద్ధులు, వితంతువులకు రూ.2 వేల నుండి 4వేలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించడం తో సోమవారం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ పిలుపు మేరకు తహసీల్దార్ యాకన్నాకు పలు డిమాండ్ల తో కూడిన వినతిపత్రం ను అందజేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వంపల్లి బాపయ్య,న్యాతరి పోచయ్య, బొసంపల్లి వినోద్, మాజీ సర్పంచ్ రాచర్ల ఆర్ కే రాజా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొసంపల్లి శ్రీనివాస్, ఇరుగురాల సదానందం, జల్లి రమేష్,కనకం రమేష్, అంజయ్య,లచ్చయ్య, రాజేశం,తిరుపతి, వెంకటస్వామి, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాలిపల్లి రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు(మంగళవారం)మండలంలోని గాలిపల్లి గ్రామ రైతువేదికలో రైతు విజ్ఞానకేంద్రం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మొక్కజొన్నలో కలుపు యాజమాన్యం పై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. రైతులు అవగాహన సదస్సు కు హాజరై మొక్కజొన్న కలుపు యాజమాన్యంపై అవగాహన కలిగివుంటే రైతులాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. రైతులకు అన్నీ విధాలా వసతులు ఏర్పాటు చేసినట్లు ఏఈఓ అర్చన తెలిపింది.

## ప్రజావాణికి స్పందన కరువు...

**- అధికారుల గైర్హాజర్**

**సూర్య, కోనరావుపేట**



ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం కోనరావుపేట తహసిల్దార్ కార్యాలయంలో నిర్వీర్యమవుతోంది. మూడు శాఖల అధికారులు మాత్రమే హాజరుకాగా, మిగతా శాఖల వారు గైర్హాజరయ్యారు. ఫలితంగా వచ్చిన దరఖాస్తుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని శాఖల అధికారుల స్పందన లేకపోవడంతో మండల ప్రజలు కలెక్టర్ కార్యాలయానికే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సంబంధిత శాఖల అధికారులు హాజరును తప్పనిసరిగా చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నవ నగరంగా రామగుండం

## - నగరంలోని ప్రతి ఏరియాలో అభివృద్ధి పనులు - శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ఏరియాలతోపాటు చుట్టుపక్క గ్రామాలను కలుపుకుని నవ నగరంగా అభివృద్ధి చేపట్టేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ.186.50 లక్షలతో గోదావరిఖని పట్టణంలోని ఆర్టీసీ కాలనీ, కేసిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, ఆర్.కె.గార్డెన్స్ ఏరియా, మార్కండేయ కాలనీ, దుర్గా నగర్, భవానీ నగర్ ప్రాంతాల్లో చేపట్టనున్న భూగర్భ మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా నిధులు రూ.100.00 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణంలో మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు పట్టణంలోని అశోక్ నగర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ తో కలిసి భూమి పూజ నిర్వహించి శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



కార్యక్రమాల్లో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సింగరేణి క్వార్టర్ ల ఏరియాకు సంబంధం లేకుండా పేద, మధ్య, ధనిక వర్గాల వారు, రిటైర్డ్ కార్మికులు ఎక్కువగా నివసిస్తున్న మార్కండేయ కాలనీ ప్రాంతంలో కనీస సదుపాయాలు లేని విషయాన్ని గుర్తించి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేయించి వీధి వీధికి యుజిడి, సిసి రోడ్లు, నల్లా కనెక్షన్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రామగుండం నగరం లో మార్కెట్ పెంచడమే ధ్యేయంగా రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు . రామగుండం ను ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే నగరంగా తీర్చి దిద్దడానికి కొత్తగా భారీ విద్యుత్ కర్మాగారాల ఏర్పాటు చేయడం జరుగుతుందని, విద్యాకేంద్రంగా తీర్చిదిద్దాడానికి మెడికల్, నర్సింగ్ కళాశాలలను అభివృద్ధి చేస్తుండడంతో పాటు రూ.250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, పీజీ సెంటర్ ను విశ్వవిద్యాలయ స్థాయికి పెంచే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంసిఎ, ఎంబిఎ కోర్సుల కొరకు ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయించి గుండెకు సంబంధించిన సమస్యలను నిర్ధారించడానికి, చికిత్స ఇక్కడే అందించడం జరుగుతుందని చెప్పారు. అందరికీ అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి లో మరో రెండు భవన బ్లాకులు సిద్ధం చేయిస్తున్నామని తెలిపారు. గోదావరిఖని నుండి సెంటెనరీ కాలనీ వరకు నాలుగు వరసల రహదారి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, సుమారు రూ.20 కోట్లు వెచ్చించి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిఇ లు షాభాజ్, శాంతి స్వరూప్, జమీల్, ఎఇ లు మీర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, ఎంఇఓ జింక మల్లేశం, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, శంకర్ నాయక్, సాగంటి శంకర్, కొలిపాక సుజాత, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## హైమస్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని పలు కూడళ్లలో 21 లక్షల రూపాయల ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ప్రధాన ద్యేయం గా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు రిటైర్డ్ సింగరేణి కార్మికుడు వేల్పుల కనకయ్య గత కొన్ని రోజుల క్రితం పని నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లాడు. ఇదే అదునుగా చూసిన దొంగలు బంగారం, వెండి, నగదు తీసుకెళ్లారు. దీని పై పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి రూరల్ ఎస్సై మల్లేశం చేరుకున్నారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## వికలాంగుల, వృద్ధుల, వితంతుల చేయూత పెన్షన్ పెంచే వరకు పోరాటం ఆగదు.

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్రంలోని వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ పెంచే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో వృద్ధులు వికలాంగులు వితంతులతో కలిసి ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించి తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము తమ ఎన్నికల మేనిఫెస్టో లో వృద్ధులకు వితంతువులకు మరియు వికలాంగులకు ఉన్నదాంట్లో రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాకముందే వృద్ధులకు 4000 రూపాయలు వితంతులకు 4000 రూపాయలు,గీత కార్మికులకు బిడి కార్మికులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షులు అంబాల రాజేందర్, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు బైరి రామ్మూర్తి, వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు మంథని రామస్వామి, దంతనపల్లి ధర్మయ్య, వడ్ల పద్మ, రజిత, కాసర్ల సంపత్, మల్లమ్మ, కవిత, సంపత్, దంతనపల్లి సమ్మయ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సిబ్బందికి సత్కారం

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ పార్వతి రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో ఇంజనీర్స్ డే సందర్భంగా ఆలయ ఇంజనీరింగ్ సిబ్బందిని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొని ఇంజనీరింగ్ సిబ్బందిని అభినందించారు.

## మొగిలి మృతి సంవత్సరం గడిచినా పరామర్శకు రాని మంత్రి శ్రీధర్ బాబు

### - బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రాగుల సతీష్

**సూర్య ముత్తారం**



కాంగ్రెస్ పార్టీ మాజీ మండలధ్యక్షుడు బాలసాని మొగిలి గౌడ్ మృతి చెంది సంవత్సరం గడిచిన పరామర్శకురాని మంత్రి శ్రీధర్ బాబు. ముత్తారం మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రాగుల సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ మండలధ్యక్షుడు బాలసాని మొగిలి గౌడ్ మృతి చెంది సంవత్సరం గడిచినా, ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు రాకపోవడం స్థానికంగా తీవ్ర విమర్శలకు దారి తీసింది. బాలసాని మొగిలి తన జీవితంలో మెజారిటీ భాగం కాంగ్రెస్ పార్టీకి అంకితమై సేవలు అందించిన నాయకుడు. ఆయన మృతికి సంవత్సరం గడిచినా కుటుంబాన్ని పరామర్శించకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో మంత్రిని ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి తీసుకెళ్లడంలో లోకల్ కాంగ్రెస్ నాయకత్వం పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల అభివృద్ధి కార్యక్రమాల కోసం మండలానికి వచ్చినప్పుడు ప్రతి కుటుంబాన్ని గుర్తుపెట్టుకున్న మంత్రికి, కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలు అందించిన మొగిలి కుటుంబం మాత్రం గుర్తుకు రాలేదు. వారి ఇంటి మీదుగానే ఎన్నోసార్లు పరామర్శలకు వచ్చినా, ఆ కుటుంబాన్ని కలవకపోవడం ఆవేదన కలిగిస్తోంది.అంతే కాకుండా ఆర్థిక భరోసా కూడా ఇవ్వలేదు అని విమర్శించారు. అలాగే మా నాయకుడు పుట్ట మధు సామాన్య ప్రజలు మృతి చెందినా వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్నారు. అదే శైలి మాకు మార్గదర్శకం. మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మొగిలి కుటుంబాన్ని విస్మరించడం అన్యాయం అని తీవ్రంగా ఆక్షేపించారు.

## జిల్లా స్థాయి సైన్స్ సెమినార్

**సూర్య, వేములవాడ**

అన్నియాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, ఎస్ ఓ లకు లకు స్కూల్ డైరెక్టర్ ఉత్తర్వులు అనుసరించిసెప్టెంబర్ 15 సోమవారం జిల్లా స్థాయి సెమినార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకంపేటలో 11 గంటలకు నిర్వహించబడుతుంది ప్రతి పాఠశాల నుండి 8 నుండి 10 చదివే ఒక విద్యార్థి మాత్రమే పాల్గొనాలి.సెమినార్ లో మాట్లాడే సమయం 6 నిముషాలు 2 నిముషాలు క్వశ్చన్స్ ఆన్సర్స్ సెషన్. జిల్లా నుండి ఇద్దరిని ఎంపిక చేసి రాష్ట్రానికి పంపబడును.మిగతా

## పెన్షన్ 6వేలు ఇవ్వాలని రెవిన్యూ ఆఫీస్ ముట్టడి

**సూర్య, చొప్పదండి**



ఎన్నికల్లో సీఎం హామీ ఇచ్చిన మేరకు వికలాంగులు, వృద్ధులు, వితంతు పెన్షన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం విహెచ్పిఎస్, ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో చొప్పదండి రెవిన్యూ కార్యాలయం ముట్టడించారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆసరా పెన్షన్ల కోసం కార్యాలయం ముట్టడించినట్లు వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వెల్మ బాపి రెడ్డి,ఎం ఆర్ పి ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి తడగొండ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4వేల నుండి 6వేలు,2వేల నుండి 4వేల వరకు చేస్తామని చెప్పి తెలంగాణలో ఉన్న 45 లక్షల ఓట్లను వేసుకొని అధికారంలోనికి వచ్చి తర్వాత మాపై నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఎన్నికల హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే పెన్షన్ దారులకు 5శాతం ఇందిరమ్మ ఇండ్లు అమలు చేయాలని కోరారు. గ్రామస్థాయి నుండి అసెంబ్లీ వరకు రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు,ఆసరా పెన్షన్ దారులు, వికలాంగుల సంఘం మండల నాయకులు కంది మల్లయ్య,మండల మహిళా నాయకురాలు పుల్లకోలా లత,మండల అధ్యక్షులు దేవదాసు,మహిళా నాయకురాలు గజ్జల రాజేశ్వరి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక

**సూర్య, వేములవాడ**

స్థాయి సైన్స్ సెమినార్ లో వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జె.వికాస్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం తెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ పోటీలను సోమవారం సిరిసిల్ల జెడ్పిహెచ్ఎస్ వెంకంపేటలో నిర్వహించారు.'క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ అండ్ చాలెంజెస్' టాపిక్ పై ప్రభుత్వ పాఠశాల విద్యార్థి వికాస్ వివరణతో పాటుగా, క్వశ్చన్, ఆన్సర్ సెషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం అభినందించారు

# విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకొని ఇంజనీర్లు ముందుకు సాగాలి

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య....**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని నిజాంబాద్ పాలిటెక్నిక్ కళాశాల లో పూర్వ విద్యార్థుల సంఘం మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి సాయి చైతన్య ఐపీఎస్ విచ్చేసి పూలమాలతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులను రిటైర్డ్ ఇంజనీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ చాలామంది ఇంజనీర్ ఈ దేశంలో పనిచేశారు కానీ మనం మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను ఎందుకు జన్మదినాన్ని ఇంజనీర్స్ డే గా జరుపుకుంటున్నాం వారు దేశానికి చేసినటువంటి సేవలు ఇంజనీరింగ్ విభాగంలో వినూత్నమైనటువంటి సేవలు మన రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ కి భారతదేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం జరిగింది మరియు వారి జన్మదిన జరుపుకుంటున్నాం ప్రతి ఒక్క విద్యార్థి ఇది నీకు



పునాది ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది మీరందరూ కూడా బాగా కష్టపడి చదివి మీకు మీ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు అలాగే ఎవరు కూడా డ్రగ్స్ మహమ్మారి నీ పారదొవ సంవత్సరం ముందు యువత ట్రాఫిక్ రూల్స్ పాటించి హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉంది డ్రగ్స్ ను మన నుంచి దూరం ఉంచుకోవడానికి యువత ముందుండాలి ఇంజనీర్స్ ఈ దేశానికి నిర్మాతలు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా శ్రీమతి పి భారతి ప్రిన్సిపల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్ సహా అధ్యక్షుడు కేఎల్వి రమణ , సంయుక్త కార్యదర్శిసత్యనారాయణ, వినోద్, మోహన్ కుమార్, బాలచందర్, బాబా శ్రీనివాస్, వై గణేష్, కళాశాల అధ్యాపకులు నాగరాజ్ ,నరేష్ కళాశాల అధ్యాపకులు మరియు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్రాంత ఇంజనీర్లను సన్మానించడం జరిగింది. జి. గంగాధర్ డి ఈ రిటైర్డ్, పి వీరేశం ఏ డి ఈ రిటైర్డ్, రాజయ్య విశ్రాంత DY EE పంచాయతీ రాజ్ ,రమణ విశ్రాంత డి ఈ ఆర్ & బి. వై గణేష్ పూర్వ విద్యార్థి మాస్టర్ అథ్లెటిక్ రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినందుకు సన్మానించడం జరిగింది.పాలిటెక్నిక్ కళాశాల టాపర్స్ విద్యార్థులు ఆరుగురికి గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ పేమెంటు మరియు బిగాల కృష్ణమూర్తి ట్రస్ట్ నుండి పదివేల రూపాయలు చెక్కు సర్టిఫికెట్ తో బహుకరించడం జరిగింది, ఏ కైవల్య, బి జాహ్నవి, k.నెక్సన్, జే రేణు శ్రీ, M. శృతి ,ఎన్ దాక్షాయిని పాటిల్, అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే కూడా నిర్వహించడం జరిగింది విద్యార్థులకు గత సంవత్సరం విద్యాభ్యాసం పూర్తయిన విద్యార్థుల కు సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.

# తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీదే

**- ఇందుర్తి ప్రాంతంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలంలో ఇందుర్తి గ్రామం గురుకుల పల్లెలో కమ్యూనిస్టు అమరులకు నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ భారీ బైక్ ర్యాలీ.అమరులకు నివాళ్లర్పిం చిన సీపీఐ నేతలు.కమ్యూనిస్టు పార్టీ నేతల ప్రాణ త్యాగాల మూలంగా,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల సాక్షిగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని,సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఐ చిగురుమామిడి మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ ఇందుర్తి,ఓగులాపూర్,గాగిరెడ్డిపల్లి చిగురుమామిడి,రేకొండ బొమ్మనపల్లి గ్రామాలలో జరిపి. అమరులైన వారి స్మారక స్థూపాల వద్ద చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

ఈ సంధర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తి కోసం, బానిసత్వానికి వ్యతిరేకంగా,ఆకలి మంటలు,ఆర్థనాదాలు, అణచివేతలకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం దాస్య శృంఖలాల విముక్తి కోసం పుట్టిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని పేర్కొన్నారు.భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నవాబుల పరిపాలనలో కొనసాగుతున్న హైదరాబాద్ రాష్ట్రానికి (తెలంగాణకు) స్వాతంత్ర్యం రాలేదని,దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది కమ్యూనిస్టులు పోరాటం చేశారని, హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబుల, దేశ్ ముఖ్లు, రజాకార్ల చేతిలో చితికి పోతున్న ప్రజల మాన,ప్రాణాలను కాపాడుకోవడం కోసం నిజాం పరిపాలన అంతం కోసం 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి



బద్ధం ఎల్లారెడ్డి,రావినారాయణరెడ్డి, మక్దుం మొయుద్దీన్ లు పిలుపునిచ్చారని వారి పిలుపుతో వేలాది గ్రామాలలో లక్షలాదిమంది సాయుధ పోరాటానికి ముందుకు వచ్చారని, అనేక గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నో సంఘాలు నిర్మించి నిజాం రజాకార్ పోలీసులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు చేశారన్నారు. వెట్టిచాకిరీ రద్దు చేయాలని, బానిసత్వం పోవాలని,దున్నేవాడికే భూమి వంటి నినాదాలతో అనేక కార్యక్రమాలతో ఊరువాడ ఉప్పెనలా ఉద్యమించారని గుర్తు చేశారు. వీరోచితంగా సాగిన ఆ మహత్తర పోరాటంలో 3,000 గ్రామాలు విముక్తి కాబడి, 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని,10 లక్షల ప్రభుత్వ భూములను పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని వెంకటరెడ్డి తెలిపారు. కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న సాయుధ పోరాటం మరింత ఉధృతమవుతున్న తరుణంలో నైజాం నవాబు ఆనాటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి 1948 సెప్టెంబర్ 17న భారత దేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. బిజెపి నేతలు తెలంగాణ విమోచన దినమంటూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.అది ముమ్మాటికీ తెలంగాణ విలీన దినోత్సవమేనని అన్నారు. ఇందుర్తి ప్రాంతంలో దొంగ అప్పు పత్రాలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా ముస్కురాజిరెడ్డి గునుకుల జనార్దన్ రెడ్డి కూన ముత్తయ్య లాంటి అనేకమంది రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి అప్పు పత్రాలను తగలబెట్టిన చరిత్ర ఉందని, ఈ ప్రాంతంలో పార్టీని నిలబెట్టడంలో ఆనాటి మహనీయులు ఎంతోమంది త్యాగం చేశారని వారి త్యాగాల పునాదులపై పార్టీ నిర్మాణం నేటికి చెక్కుచెదరకుండా ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉధృతంగా సాగుతున్న తరుణంలో కరీంనగర్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ నేతలు కీలకంగా వ్యవహరించారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన అగ్ర నేత బద్ధం ఎల్లారెడ్డి తో పాటు అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతి రెడ్డి లాంటి ఎంతోమంది గొప్ప నేతలు సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించారని, ఈ ప్రాంత ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందు కు సిపిఐ శ్రేణులు కంకణ బద్దులు కావాల్సిన అవసరం ఉందని, కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉన్న చిగురుమామిడి మండలంలో రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరవేయడం కోసం అందరూ పనిచేయాలని, అమరులు చూపిన బాటలో నడుస్తూ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీనీ బలోపేతంచేయడం కోసం కృషి చేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,గూడెం లక్ష్మి,బత్తుల బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,మావురపు రాజు,తేరాల సత్యనారాయణ, లంకదాసరి కల్యాణ్,బి.యుగేందర్ ,మండల కార్యదర్శి సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ,పైడిపెల్లి వెంకటేష్,సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,మాజీ మండల కార్యదర్శి ఎనగందుల రాజయ్య,మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి, కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు కూన లెనిన్,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు మహమ్మద్ ఉస్మాన్ పాషా, ఇల్లందుల రాజయ్య,మంద ఎల్లయ్య,ఎలగందుల రాజు,అల్లేపు జంపయ్య,కయ్యం తిరుపతి, కాత మల్లయ్య,నీల వెంకన్న ,రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే సెలబ్రేషన్స్ జరపడం జరిగినది.ఈ సందర్భంగా ఈ. జనార్ధన్ డి. ఈ. ఈ. పంచాయతీ రాజ్ కరీంనగర్ ప్రముఖ ఇంజనీర్ కోల అన్నా రెడ్డిలను ఘనంగా సత్కరిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, సెక్రెటరీ రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు . ఇంజనీర్స్ డే సందర్భంగా కోల అన్నారెడ్డి మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు . ప్రతి సంవత్సరం రెడ్ క్రాస్ లో ఇంజనీర్స్ ని ఘనంగా సత్కరిస్తున్నాము.

## ఎన్.సి.సి జాతీయ స్థాయి శిక్షణ శిభిరంలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్**




సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 13 వరకు వరంగల్ పట్టణంలో డైరక్టర్ జనరల్ ఆఫ్ ఎన్.సి.సి ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ' ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ ' క్యాంపులో స్థానిక మంకమ్మ తోటలోని పారమిత పాఠశాల ఎన్.సి.సి క్యాడెట్లు పాల్గొన్నట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. నేటి యువత లో జాతి సమైక్యతను, దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో భీహార్ , జార?ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎన్. సి. సి క్యాడెట్ల మధ్య వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ ఎన్. సి. సి గ్రూప్ హెడ్ క్వార్టర్ విభాగం నుండి పారమిత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న పారమిత ఎన్. సి. సి క్యాడెట్లు గజ్జల శ్రీ రాం తేజ్ (డ్రాయింగ్ ), ఉయ్యాల నందీశ్వర్ (వాయి ద్యం) సర్జన వర్షిత్ క్రీడలు(ఖో ఖో ) పాల్గొని అత్యద్భుత ప్రదర్శన కనబరిచారు. అద్భుత ప్రతిభ కనబరచిన పారమిత పాఠశాల ఎన్.సి.సి క్యాడెట్లను 9 తెలంగాణ ఎన్. సి. సి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎకె.జయంత అభినందించారు. ఇట్టి క్యాంపులో పాల్గొన్న పారమిత ఎన్.సి.సి క్యాడెట్లను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాద్యాయులు ప్రశాంత్, బాలాజీ, సమన్వయ కర్త శ్రీనాథ్ , ఎన్.సి.సి ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## చేయూత పెన్షన్ వెంటనే పెంచి అమలు చేయాలి

**- ఎన్నికల హామీ నెరవేర్చాలి**

**సూర్య గంగాధర**



వికలాంగుల, చేయూత పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారం లోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీలు నెరవేర్చి వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కులపోరాట సమితి ఏమర్పిస్ గంగాధర మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహశిల్దర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. మండల తహసీల్దార్ అంబటి రజితకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా ఏమార్పిస్ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం అధికారం లొ ఉన్న ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల హామీ వికలాంగుల పింఛన్ 4000 నుండి 6000-రూ లకు వృద్ధులు, వితంతుల, ఒంటరి మహిళల చేయూత పింఛన్లు 2000నుండి 4000 లకు100 రోజుల్లో పెంచుతాం అని నూతన పెన్షన్లు ఇస్తానని చెప్పి ఓట్లు వేసుకొని అధికారం లోకి వచ్చి 21నెలలు అవుతున్న ఇప్పటికి పెంచకపోవటం చాలా బాధాకరమన్నారు. పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లొ విహెచ్ పిస్ మండల అధ్యక్షులు .గంగాధర యాదయ్య ఎం మార్పస్ మండల అధ్యక్షులు గంగాధర రవి చిలుముల రాజయ్య రాష్ట్ర నాయకులు. ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బెజ్జంకి నరేష్..విహెచ్ పిస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుముల జనార్దన్. .గంగాధర కొమురయ్య, ఉపాధ్యక్షులు మొట్ట నరసయ్య, సభ్యులు.. జాగిరి అజయ్ ముద్రకోలా హన్మంతు.బత్తిని శ్రీనివాస్ గౌడ్. ప్యాట దుర్గయ్య. గంగాధర కొండయ్య, సభ్యులు గంగాధర మల్లేశం.గుంటుకు వినయ్. గుంటుకు మహేందర్ . లింగాల రాజు. శారదా. మమత. నీలావతి. మంజుల ఆంజిలి. మరియు వికలాంగుల వృద్ధులు వితంతువు లు నూతన పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

.